నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
బుధవారం 22 జనవరి 2025 పేజీలు 8






## సీఎం చంద్రబాబు, బ్రహ్మణిని కలసిన ఎమ్మెల్యే సోదరుడు జగన్నాథ్

దావోస్ పర్యటనలో ఉన్న సీఎం నారాచంద్రబాబు, నారా లోకేష్ సతీమణి బ్రహ్మణి, పలువురు మంత్రులను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సోదరుడు ఐర్లాండ్ పార్లమెంట్ ఎన్నారై, తెదేపా నాయకులు ముత్తుముల జగన్నాథ్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఏపిని అభివృద్ధిపథంలో నడిపేందుకు దావోస్ పర్యటనకు రావటం చాలా సంతోషంగా ఉందని, అభివృద్ధికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.







గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ టూర్‌లో భాగంగా మంగళవారం చండీఘడ్ రాష్ట్రంలో కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో కమిటీ సభ్యులు, అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

### కక్ష సాధింపు రాజకీయాలు

# జగన్‌కే సాధ్యం

**దళితులను మోసం చేసిన జగన్‌రెడ్డి**

**ఓట్ల కోసమే ఎన్నికల ముందు హడావుడిగా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు**

**అంబేద్కర్ స్మృతి వనం పనులు పూర్తి కాకుండానే ప్రారంభంతో మోసం**

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జగన్ లాగా తాము కక్ష్య సాధింపు రాజకీయాలు చేసి ప్రజాధనం దుర్వినియోగం చేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం ఆయన సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుతో కలిసి విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనం సందర్శించి మిగిలిపోయిన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ నవ్యాంధ్ర రాజధానిలో దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గత టిడిపి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. అందుకనుగుణంగా అమరావతిలో స్థలం కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాం, కానీ జగన్ అధికారంలోకి వచ్చాక చంద్రబాబు నాయుడుకు మంచి పేరొస్తుందన్న దుర్బుద్ధితో ఆ ప్రాజెక్టును నిర్వీర్యం చేసి జగన్ తన కక్ష సాధింపు రాజకీయాల కోసం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను సైతం అవమానించారు. ఎన్నికల ముందు దళితుల ఓట్ల కోసం మిగతా 3లో

## జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్‌గా డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి

**బాధ్యతల స్వీకరణ అనంతరం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన కె.అద్దయ్య**





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్‌గా డిప్యూటీ కలెక్టర్ కె.అద్దయ్య మంగళవారం బాధ్యతలు సేకరించారు. ఈ సందర్భగా జిహెచ్ అడ్మినిస్ట్రేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన అద్దయ్యని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.ఏడుకొండలరావు, సూపరింటెండెంట్ డాక్టర్ టి.జమున మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో జిల్లాలో డిప్యూటీ కలెక్టర్‌గా పని చేసిన అనుభవం వుందని, జిల్లా ప్రజలకు జిజిహెచ్ సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చేందుకు కృషి చేస్తానని అద్దయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో అడ్మిన్ విభాగాల సిబ్బందితో సమావేశం అయ్యారు. జిజిహెచ్‌లో విభాగాలు, సిబ్బంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేషంట్ కేర్ మొదట ప్రాధాన్యతగా వుండాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో సిఎస్ఆర్ఎంవో డాక్టర్ మాధవీలత, డెప్యూటీ డైరెక్టర్ మంజుల, అడిషనల్ డైరెక్టర్ లక్ష్మీకుమారి, ఏవో రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌ను కలసిన అద్దయ్య

జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమితులైన డెప్యూటీ కలెక్టర్ అద్దయ్య జిల్లా కలెక్టర్‌ను మర్యాపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం ఇటీవల అన్ని టీచింగ్ హాస్పిటల్స్‌కు డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారిని నియమించారని, అందులో భాగంగా బాధ్యతలు స్వీకరించినట్టు తెలిపారు.

## అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశం**







ఒంగోలు, మేజర్‌న్యూస్ : రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కారము, రీసర్వేపై క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఆయా అంశాలపై మంగళవారం ప్రకాశం భవనం నుంచి డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిందని కలెక్టర్ అన్నారు. ఈ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ముఖ్యంగా రెవిన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె పునరుద్ఘాటించారు. మ్యూటేషన్ల విషయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రస్తుతం రీ సర్వే ప్రక్రియను కూడా మండలంలోని ఒక్క గ్రామానికే చేస్తున్నందున లోప రహితముగా నిర్వహించాలని అన్నారు. సర్వే అంశాలపై రెవెన్యూ సిబ్బందికి స్పష్టమైన అవగాహన కోసమే జిల్లాస్థాయిలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆమె గుర్తు చేశారు. మీకోసం అర్జీల పరిష్కారంలోనూ నిర్లక్ష్యం ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డీ.ఆర్.ఓ బి.చిన్న ఓబులేసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయనిధి ఆసరా



రేపల్లే, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం అనారోగ్యానికి గురై చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిది ద్వార వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల కుటుంబాలు పేదరికం కారణంగా సరైన వైద్యం అందక ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో అనారోగ్యానికి గురైన 6 గురు బాధితులకు రూ.8,05,693 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. చెక్కులు పంపిణీ చేసిన వారిలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ పంతాని మురళీధరరావు, టిడిపి గ్రామీణ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నోన్ పర్సన్స్ సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్ : హ్యాకర్లు వివిధ ఫోన్ నెంబర్లతో జిల్లా కలెక్టర్ గుర్తింపును దుర్వినియోగం చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు, ఉద్యో గులు, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు కలెక్టర్ ఫోటో, గుర్తింపు చిహ్నాలతో ఎవరికైనా ఎలాంటి సందేశాలు వచ్చినా స్పందించరాదని తెలిపారు. హ్యాకర్లు కలెక్టర్ గుర్తింపును దుర్వినియోగం చేస్తూ 94724297132 ఈ నెంబర్ నుండి కొందరికి మెసేజ్‌లు వెళ్లాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు మరింత అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తుల నెంబర్లతో ఎలాంటి సమాచారం వచ్చిన తక్షణ మే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

## ధన్యజీవి రావులపల్లి చెంచయ్య



మార్కాపురం, మేజర్‌న్యూస్: నమ్మిన సిద్ధాంతం కోసం ఉన్నతమైన ఉద్యోగాన్ని వదులుకొని భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి తుది శ్వాస వరకు పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించిన గొప్ప వ్యక్తి, ధన్యజీవి, ఆదర్శప్రాయులు రావులపల్లి చెంచయ్య అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ అన్నారు. స్వర్గీయ రావులపల్లి చెంచయ్య 17వ వర్ధంతి సభ భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశిమ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణ మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంలో తొలితరం కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా, ముఖ్యంగా వ్యవసాయ కూలీలు, రైతుల సమస్యలపై అకుంఠిత దీక్షతో పోరాటాలు చేసిన ప్రజా నేత చెంచయ్య అని అన్నారు. ఈ సందర్భంగా తొలుత రావులపల్లి చెంచయ్య చిత్ర పటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్ నారా యణ, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్, ఏపీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్‌వి రమణ, పార్టీ నాయకులు ఎస్ కె. కాసీం, పార్టీ పట్టణ కార్యదర్శి చిత్తూరి పెద్దన్న, ఆటో కార్మిక సంఘం అధ్యక్షుడు ఏలూరి వెంకట రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# అజయ్‌మిశ్రా దృష్టికి మాజీ సైనికుల సమస్యలు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా గుంటూరు విచ్చేసిన హెడ్ క్వార్టర్స్ తెలంగాణ ఆంధ్ర జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసి, తన పరిధిలో మాజీ సైనికులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను జి ఓ సి మేజర్ జనరల్ అజయ్ మిశ్రా కు వివరిస్తున్న బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు, సెక్రటరీ నరసింహం. మొదటిగా జనరల్ అజయ్ మిశ్రా వార్ మెమోరియల్ స్థూపానికి నివాళులు అర్పించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా, మాజీ సైనికులు, విడిస్ వార్ విడోస్ యొక్క సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలను జనరల్ మిశ్రా కి వివరించారు. ఈసిహెచ్‌ఎస్ ద్వారా అందుతున్న వైద్య విధానం పై మాజీ సైనికులు లేవనెత్తిన కొన్ని సమస్యలకు గుంటూరు పాలిక్లినిక్ ఇన్చార్జి కల్నల్ సుధాకర్ పరిష్కారాలు తెలియజేయగా, మిగతా సమస్యలను పై స్థాయిలో చర్చించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని మేజర్ జనరల్ మిశ్రా హామి ఇచ్చారు. కార్యక్రమంలో కల్నల్ దాసు, జెడ్ ఎస్ బి సూపరింటెండెంట్ ఆనందరావు, జెడ్ ఎస్ బి సిబ్బంది, తెనాలి అసోసియేషన్ ప్రెసిడెంట్ మహారాజు, వివిధ సంఘాల మాజీ సైనికులు, విడోస్ పాల్గొన్నారు.

# పేదల అవసరాలు తీర్చుతున్న పట్టణ ఆదర్శ వేదిక



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ పేదవారి పట్ల ప్రేమ కరుణ దయ చూపుతూ వారి అవసరాలను తీర్చేందు కు కృషి చేయాలని డి.ఎస్.పి ఆవుల శ్రీనివాసరావు కోరారు మంగళ వారం పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో పద్మావతి సినిమా హాలు సెంటర్ లో గల ఆంజనేయ స్వామి ఆల యం వద్ద ఉన్న యాచకులకు రైల్వే స్టేషన్, నెహ్రూ బొమ్మ సెంటర్ లో ఉన్న యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజానికి సేవ చేయడానికి ముందుకు రావాలని తద్వారా సమాజంలో అసమానతలు తొలగిపోతాయన్నారు. పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ చలి తీవ్రతను తట్టుకోలేక యాచకులు పడుతున్న బాధను కళ్లారా చూసి దాతల సహకారంతో వారికి దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బి.వి మోహ నరావు, సభ్యులు కె. ఆనంద రావు,ఎన్. సాయి కృష్ణ మా చార్యులు, ఏ. వేంకటేశ్వర రావు,కె. నటరాజు,ఎస్ కె. బషీ ర్,కె.సాంబ శివరావు,పి జవహర్,జి. సాంబశివ రావు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలతో రైతులకు మేలు





రేపల్లే, మేజర్‌న్యూస్: పశు ఆరోగ్య శిబిరాల ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని చెన్నుపల్లి వారి పాలెం గ్రామ సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య అన్నారు. మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరూ పాడి పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అలాంటి వారికి పశు వైద్య శిబిరాలు ఎంత గానో ఉపయోగపడతాయని తెలిపారు.బొబ్బర్లంక పశువైద్యాధికారిణి డాక్టర్. పి. మీనాక్షి దేవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులు కు వైద్య సేవలు అందించాలని దృక్పథం తో చేపట్టిన పశు ఆరోగ్య శిబిరాలులు లో భాగంగా రేపల్లే సహాయ సంచాలకులు డాక్టర్. బెల్లంకొండ నాంచారయ్య ఆదేశాలు మేరకు మండలం లోని మొల్లగుంట, చెన్నుపల్లివారిపాలెం గ్రామ పంచాయతీ నందు పశు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పశువులకు నట్టల నివారణ మందు లు, తిరగకట్టే పశువులకు పరీక్షలు నిర్వహించి వాటికి అవ సరమైన మందులు చూడి పశువులకు చూడి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. పాడి రైతులకు లివర్ టానిక్ లు, ఖనిజలవణ మిశ్రమం ను అందించినట్లు డాక్టర్ మీనాక్షి దేవి తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్,టీడీపీ నాయకులు ఎన్. వర ప్రసాద్, ఎం నవీన్,జి లక్ష్మణ రావు, మాజీ సర్పంచ్ పుల్లారావు, లైవ్ స్టాక్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, గొట్టిపాటి దేవర్ధన్‌రావు, రత్నం, బాబు రావు, పశు సంవర్ధక సహాయకులు కుమారి, స్వాతి, పశువైద్య సిబ్బంది రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో నిర్వహించే పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ అన్నారు.మండలంలోని నల్లమోతు వారిపాలెం గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ షనీల కుమారి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకొని తమ పశువులకు అవసరమైన వైద్య చికిత్సను చేయించుకోవాలని, దూడలకు సన్న జీవాలకు నట్టల నివారణ మందులు వేయించుకోవాలని కోరారు. అనంతరం జిల్లా అధికారి దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లె చిన్న మాడా శ్రీనివాస రావు, గరిగంటి శ్రీనివాసరావు, అట్ల బాల శంకర్ రెడ్డి, సహాయ సంచాలకులు డాక్టర్ శంకర్రావు, మండల పశు వైద్యాధికారి డాక్టర్ రేచల్ దివ్య ,పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి సర్వే పరిశీలన



బాపట్ల, మేజర్‌న్యూస్: కుష్టు వ్యాధి సర్వే (20-1-2025 నుండి 2-2-2025 వరకు)ఇందులో భాగంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, డిస్టిక్ న్యూక్లియస్ టీం ద్వారా ఇంటింటి కుష్టు వ్యాధి సర్వే ను పరిశీలన చేసి మెడికల్ ఆఫీసర్లకు, సూపర్వైజర్లకు , ఏఎన్ఎం లకు ఆశలకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా విజయమ్మ ప్రజలకు కుష్టు వ్యాధి యొక్క లక్షణాలు ప్రారంభదశలోనే వ్యాధిని కనుగొనే విధానం గురించి అవగాహన కల్పించారు.

## ఒలంపియాడ్‌లో ప్రతిభ



బాపట్ల,, మేజర్‌న్యూస్: భారత వాతావరణ శాఖ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగినటువంటి ఒలంపియాడ్ లో బాపట్ల పబ్లిక్ స్కూల్ నుంచి పాల్గొన్న 9వ తరగతి చదువుతున్న నిహారిక స్టేట్ సెకండ్ వచ్చిన సందర్భంగా దిల్లీలోని విజ్ఞాన్ భవన్లో ఆమెను భారత వాతావరణ శాఖ డైరెక్టర్ మృత్యుంజయ మహా పాత్ర జ్ఞాపకతో సత్కరించారు. ఈ సందర్భంగా బాపట్ల పబ్లిక్ స్కూల్లో నిహారికను శాలువా మెమొంటోతో మంగళవారం బాపట్ల వాతావరణ శాఖ కు సంబంధించిన శాస్త్రవేత్తలు జె. పద్రక్, ఎం.రమేష్ బాబు, బి. ప్రసాద్, జి. గుప్తేష్ ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస రఘురాం, ఉపాధ్యాయులు అభినందించి సత్కరించారు.

## దోమల నివారణకై మిడ్ డే ఫాగింగ్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఆదేశాల మేరకు దోమల నివారణకు డే ఫాగింగ్ పారిశుద్ధ కార్మికుల ద్వారా నిర్వహించారు. అన్ని ప్రధాన డ్రైనేజీల నందు అంతర్గత రహదారుల డ్రైనేజీల నందు ఫాగింగ్ నిర్వహించారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షకీల్ ఫాగింగ్ ను దగ్గర నుండి పర్యవేక్షించారు. ఈ ఫాగింగ్ పర్యవేక్షించిన వారిలో శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, సి.హెచ్ కరుణ, ఉన్నారు.

## స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి లో స్వామి వివేకానంద 163 వ జన్మతిథి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం మంగళహరతి, సుప్రభాతం, ధ్యానం, ప్రత్యేక పూజ,భజన లు,మత్రపుష్పం, నివేదన ,హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మరాజు వెంకట సుబ్బారావు, స్వామి పూర్ణానంద మహరాజ్ అనుగ్రహ భాషణ చేస్తూ శివ జ్ఞానే జీవ సేవ అన్న స్వామి వివేకానంద సూక్తి నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు.ఈ కార్యక్రమంలో పెనుమెత్స బాపిరాజు, పార్వతమ్మ ,ఏ. వెంకటేశ్వర్లు, రామ్మోహనరావు, సనకా శ్రీనివాసరావు, బుల్లియ్య, చందు మణి, పార్వతి, గాయత్రి ,లక్ష్మీ సత్యవతి,తవ్వా స్వామి, ఆలపాటి సాంబశివరావు, లక్ష్మి ప్రసన్న ,జిడుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# నీలం చొరవతో పన్నెండేళ్ళ నిరీక్షణకు ఫలితం

## తమ్ముడు మరణిస్తే అన్నకు కారుణ్య నియామకం కింద తొలిసారిగా ప్రభుత్వ ఉద్యోగం

### జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు, కృతజ్ఞతలు తెలిపిన దళిత నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత నేత నీలం నాగేంద్ర ప్రత్యేక చొరవతో పన్నెండేళ్ళ నిరీక్షణకు ఫలితం లభించింది. తమ్ముడు మరణిస్తే అన్నకు కారుణ్య నియామకం కింద తొలిసారిగా ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా చేశారు. కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్లో పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన నావూరి రామకృష్ణ మరణానంతరం 12 ఏళ్ళ తరువాత రామకృష్ణ అన్న ఏడుకొండలుకు కారుణ్య నియామకం క్రింద జిల్లా కలెక్టర్ ఉద్యోగ ఉత్తర్వులు ఇచ్చారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు సమక్షంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఏడుకొండలుకు అటెండర్‌గా నియమించిన ఉత్తర్వుల్ని ఇచ్చారు. మద్రిపూడి మండలం చిమట గ్రామానికి చెందిన ఎస్సీ మాల కులస్తులు నావూరి అంజమ్మ, వెంకటస్వామి దంపతులకు చిన్న కొడుకు రామకృష్ణ పుట్టుకతో మూగ రామకృష్ణ కుటుంబం చీమకుర్తి మండలం మద్రిచెట్లపాలెంలో స్థిరపడింది. రామకృష్ణకు డిసిఓ కార్యాలయంలో టైపిస్టుగా ఓపెన్ కాంపిటీషన్లో ఉద్యోగం వచ్చింది. రామకృష్ణ ఒంగోలులో ఉద్యోగం చేస్తూ రోజూ మద్రిచెట్ల పాలెంలోని ఇంటికి వచ్చేవాడు. 12 ఏళ్ళ క్రితం మద్రిచెట్లపాలెంలో బహిర్భూమికి బయటకు వెళ్లిన రామకృష్ణ కాలుజారి గ్రానైట్ క్వారీ గుంటల్లో పడి మరణించాడు. రామకృష్ణ మరణంతో కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాల్సి ఉంది. అయితే రామకృష్ణ తల్లిదండ్రులు తాము వృద్ధులమని, తమకు ఉద్యోగం వద్దని, తమ పెద్ద కుమారుడు ఏడుకొండలకు ఉద్యోగం ఇప్పించాలని కో-ఆపరేటివ్ అధికారులను కోరారు. అయితే ఏడుకొండలకు ఉద్యోగం ఇచ్చేందుకు కో-ఆపరేటివ్ అధికారులు నిరాకరించారు. దారా అంజయ్య ద్వారా దళిత నేత నీలం దృష్టికి ఈ అంశం వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు మరణిస్తే కారుణ్య నియామకం కింద ఉద్యోగాలను ఇచ్చే ప్రభుత్వ జీఓలను అధ్యయనం చేసిన నీలం నాగేంద్రరావు తమ్ముడు మరణిస్తే అన్నకు ఉద్యోగం ఇవ్వవచ్చు అని పేర్కొన్న జీఓను రిఫరెన్స్‌గా చూపి, వెంకటస్వామి కుటుంబ సభ్యులతో మరొకసారి దరఖాస్తు చేయించారు. జిల్లా కలెక్టర్ తమీం అన్సారియాతో మాట్లాడారు. నీలం అభిప్రాయంతో ఏకీభవించారు. వెంటనే కారుణ్య నియామకం కింద నావూరి రామకృష్ణ సోదరుడు ఏడుకొండలకు కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్‌లోనే ఉద్యోగం మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు అన్న మరణిస్తే తమ్ముడికి, అక్క మరణిస్తే చెల్లికి ఉద్యోగాలు ఇచ్చే రూల్స్ ఉన్న ప్రకాశం జిల్లా చరిత్రలో మొట్టమొదటిసారిగా తమ్ముడు మరణిస్తే అన్నకు ఉద్యోగం ఇచ్చిన ఘటన దళిత నేత నీలం నాగేంద్రరావు, జిల్లా కలెక్టర్ అన్సారియా వల్ల చరిత్రగా, రిఫరెన్స్‌గా నిలిచిపోయింది. జిల్లా కలెక్టర్‌కు దళిత నేత నీలం నాగేంద్రరావు, బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాటికలపూడి జయరాం, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్యలకు నావూరి అంజమ్మ, వెంకటస్వామి, ఏడుకొండలులు కృతజ్ఞతలు తెలిపారు.

## కక్ష సాధింపు రాజకీయాలు జగన్‌కే సాధ్యం



**మొదటి పేజీ తరువాయి** జగన్ విజయవాడలో హడావుడిగా అంబేద్కర్ విగ్రహం పనులు చేపట్టారు. పనులు పూర్తికాకముందే ప్రారంభం చేసి ఫేక్ రాజకీయాలు చేశారు. ఈ ప్రాజెక్టుకి సంబంధించి చాలా పనులు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తాం, జగన్ లాగా మేం కక్ష సాధింపు రాజకీయాలతో ప్రజాధనం దుర్వినియోగం చేయమని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని మంత్రి స్వామి తెలియజేశారు.

## బ్యారన్ దగ్ధం

### సుమారు రూ.3లక్షల ఆస్తి నష్టం

కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని కట్టావారిపాలెం గ్రామంలో బ్యారన్ దగ్ధమై సుమారు రూ.3లక్షలు ఆస్తి నష్టం అయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కట్టా వారిపాలెం గ్రామానికి చెందిన రావెళ్ల చెంచురామయ్య బ్యారన్లో క్యూరింగ్లో ఉన్న కర్ర జా 6 మొద్దు కొట్టంపై పడడంతో మంటలు జలరేగాయి. వెంటనే అక్కడ ఉన్న వారు గమనించి. స్థానిక అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేయడం జరిగింది. అగ్నిమాపక సిబ్బంది వచ్చేసరికి బ్యారన్లో క్యూరింగ్ లో ఉన్న 1350 కర్ర పూర్తి స్థాయిలో టైర్లు కాలిపోయాయి. దానిని ఆనుకొని ఉన్న ఆరికట్ల వెంకటసుబ్బయ్య బ్యారన్లో కూడా పొగ రావడంతో వెంటనే అగ్నిన పక సిబ్బంది. అక్కడ కూడ నీరు కొట్టడం జరిగింది. అప్పటికే 15 టైర్లు కమిలిపోయినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి స్థాయిలో కాలిపోయిన బ్యారన్ ఆస్థి నష్టం సుమారు రూ.2.50 నుంచి 3లక్షల మధ్య ఉంటుందని అగ్నిమాపక సిబ్బంది తెలియచేశారు.

## విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం:యువకుడు మృతి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని వంగపాడు గ్రామంలో విద్యుత్ స్తంభంపై నుండి పడి యువకుడు మృతి చెందినట్లు ఏఎస్సై భాస్కర్ రావు తెలిపారు. ఏఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం ఉదయం గురవాజిపేట గ్రామానికి చెందిన కుమ్మరికుంట దేవరాజు (21) వంగపాడు గ్రామ పోలాల్లో విద్యుత్ స్తంభం ఎక్కి మరమత్తులు చేస్తుండగా విద్యుత్ సరఫరాపై నుండి పడి మృతి చెందినట్లు తెలిపారు. గురవాజిపేట విద్యుత్ సబ్ స్టేషన్‌లో జూనియర్ లైన్ మెన్లుగా పని చేస్తున్న నాగిరెడ్డి, మహేశ్వర్ రెడ్డిలు కరెంట్ లైన్ మరమత్తులు నిమిత్తం రాజును కరెంట్ స్తంభంపై ఎక్కించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోక పోవడం వల్ల విద్యుత్ షాక్‌కు గురై క్రింద పడిపోయి మరణించినట్లు మృతుని తండ్రి చిట్టిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు: సీఐ

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినట్లయితే అట్టి వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ షేక్ ఖాజావలి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని ఆటో స్టాండ్ల వద్ద ఆటో డ్రైవర్లకు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఖాజావలి మాట్లాడుతూ ఆటోలలో అధికంగా ప్రయాణికులను ఎక్కించుకొని వేగంగా నడపడం వల్ల ప్రమాదాలు జరిగి అనేక మంది మృత్యువాత పడుతున్నారని తెలియజేశారు. అతివేగంగా వాహనాలు నడిపినా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని గ్రామాలకు వెళితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు ఎస్సై కె.మాధవరావు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## శిశు ఆధార్ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోండి: సిడిపిఓ కృష్ణకుమారి



పంగులూరు, మేజర్ న్యూస్:ఆరు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డులు మంజూరు చేయడం కోసం అంగనవాడి కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ కృష్ణకుమారి అన్నారు. మండలంలోని ముప్పవరం అంగన్వాడి కేంద్రంలో శిశు ఆధార్ క్యాంపును సిడిపిఓ కృష్ణకుమారి ప్రారంభించారు. ఈ క్యాంపులో 35 మంది చిన్నారులకు ఆధార్ కార్డు నమోదు చేసినట్లు కృష్ణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు బాల బాలికలందరూ ఆధార్ కలిగి ఉండాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అంగన్వాడి టీచర్లు ఆయాలు శిశు ఆధార్ స్పెషల్ క్యాంప్ పై విస్తృత ప్రచారం చేసి గ్రామాల్లోని చిన్నారులంతా ఆధార్ నమోదు చేయించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ ఆధార్ క్యాంపులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కృష్ణకుమారి కోరారు. ఈ కార్యక్రమంలో శిశు ఆధార్ కేంద్ర నిర్వాహకులు మేడూరి శ్రీహర్ష, సెక్టార్ సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడీ టీచర్లు టీ ప్రసన్నకుమారి, కే సుధారాణి, ఐ శ్రీలక్ష్మి, బి శ్యామల పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: పట్టణం నరాలశెట్టివారిపాలెం ఇటీవల కాలంలో అగ్ని ప్రమాదం జరిగి ఇంట్లో ఉన్నటువంటి వస్తువులు బట్టలు అన్నీ కాలిపోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నటువంటి టాక్సీ డ్రైవర్ షేక్ వలి కుటుంబానికి అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ వారు బాపట్ల జిల్లా క్రైమ్ డిఎస్పి జగదీష్ నాయక్ చేతుల మీదగా షేక్ వలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.అనంతరం క్రైమ్ డి.ఎస్.పి జగదీష్ నాయక్ మాట్లాడుతూ అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ ను ప్రోత్సహిస్తున్నటువంటి ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నాను అని ఆపదలో ఉన్నవారికి మేమున్నాము అని ఒక భరోసా ఇవ్వటం చాలా మంచి వ్యక్తిత్వం కలిగి ఉండాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చందనం మధుబాబు, చందనం రాజేష్, కొండపాటూరి అనిల్ కుమార్, షేక్ షౌకత్ అలీ, వైయస్ రావు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభించండి

### బి కే యం యు శ్రీధర్



బాపట్ల మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభించాలని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెల్డి భాగ్య శ్రీధర్.బాపట్ల జిల్లాల్లో ఇప్పటికే వలసలు తీవ్రమయ్యావని చుండూరు పల్లి పరిసర ప్రాంత గ్రామాలకు గ్రామాలే ఖాళీ అవుతున్నాయి. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో 100 రోజుల ఉపాధి పనులు వెంటనే మొదలుపెట్టి వలసలు ఆపాలని, రోజు వేతనం 700 రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్లపై వెంటనే ఎంపీడీవోలకు, ఏపీవోలకు మెమోరాండం లు బుధవారం ఎవరి మండలాల్లో వారు సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## వావిలేటిపాడులో పశు ఆరోగ్య శిబిరాలు




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పశువుల సంరక్షణ కోసం గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలు వినియోగించుకోవాలని పశు వైద్యాధికారి జె.శ్రావణి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో ఆరోగ్య పశు వైద్యశిబిరం చేపట్టారు. ఈ శిబిరంలో గేదెలు, గొర్రెలు, దూడలు, మేకలకు నటల నివారణ మందులు తాగించడం జరిగిందన్నారు. పశువులకు పరీక్షించి మందులు కూడా ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. గ్రామాలలో సన్న జీవాలకు నట్టల నివారణ మందులు తాగించి టీకాలు వేసినట్టు పశువులకు సాధారణ చికిత్స చేసినట్టు ఈ సందర్భంగా తెలిపారు రాష్ట్రంలో పాడి పశు జీవాల రైతులకు సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని క్షేత్రస్థాయిలో ఉచితంగా పశువులకు జీవాలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు మరోసారి రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని వైద్యాధికారిని జె.శ్రావణి పేర్కొన్నారు.

# నోటు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల



మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు 2,280 నోట్ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు శాసనసభ్యులకి కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా విద్యార్థినీలను ఉద్దేశించి శాసనసభ్యులు వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినం ఈ నెల 23వ తేదీన ఈ నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేయాల్సి ఉందని, అదే రోజు మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ లోని ఇంటి వద్ద ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినీలు, ఉపాధ్యాయులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# దుకాణాల వేలంపాటల ఆదాయం రూ.41,09,600లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానం నందు 01-02-2025 నుండి 31-01-2026 వరకు ఒక సంవత్సరం దేవస్థానం ఆవరణలో దుకాణాలు నిర్వహించుకొనుటకు మంగళవారం జరిగిన బహిరంగ వేలం పాటలు నిర్వహించగా ఆదాయం 41,09,600 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహ బాబు తెలిపారు. ఈ సందర్భంగా కొబ్బరికాయలు పూజా ద్రవ్యాలు అమ్ముకొనుటకు 7,25,000, ఫ్యాన్సీ వస్తువులకు 4,25,000, వాహనపార్కింగ్ వసూలుకు 4,00,000, కూల్ డ్రింక్స్ అమ్ముకొనుటకు 1,56,000 కొబ్బరిచిప్పలు పోగుచేసుకునేందుకు 4,12,000, గాజులు అమ్ముకొనుటకు 2,00,000, చిల్లరసరుకులు అమ్ముకునేందుకు 1,50,000 మిఠాయిలు అమ్ముటకు 92,000 పండ్లు,పూలు అమ్ముటకు 60,000, పడిబియ్యం పోగచేసుకునేందుకు 80,000 పాదరక్షలు భద్రపరచుటకు 9,600 తలనీలాలు పోగుచేసుకునేందుకు 14,00,000 మొత్తం కలిపి 41,09,600 వచ్చినట్లు గ్యాస్ పొయ్యిలు అద్దె, ఫలహారశాల, క్యాసెట్లు సీడీలు, గోరింటాకు పెట్టుట వాయిదా వేసినట్లు ఇఓ తెలిపారు. ఈ బహిరంగ వేలం కార్యక్రమంలో దేవాదాయ అధికారి జి.ఏ.సత్యనారాయణ, ఇఓ నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, సర్పంచ్ ఖాదరబీబుజ్జి, పలువురు స్థానికులు, దేవస్థానం సిబ్బంది, పాటదారులు పాల్గొన్నారు.

# బ్లాక్ స్పాట్‌లలో వెంటనే నివారణ చర్యలు: సంయుక్త కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్లో జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ యాక్సిడెంట్స్ డేటాను పరిశీలించి ప్రమాదల నివారణకు పలు సూచనలు చేశారు. 2023 వ సంవత్సరం లో జిల్లాలో 567 యాక్సిడెంట్స్ జరగగా, 2024 వ సంవత్సరం 522 యాక్సిడెంట్స్ జరిగాయని గణాంకాలని బట్టి తెలుస్తుందని, ఈ సంఖ్య జీరో కు తీసుకువచ్చేందుకు అందరు కృషి చెయ్యాలని అన్నారు. గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని నేషనల్ హై వే, ఆర్ అండ్ బి, మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ప్రమాదాల సమయం లో క్షతగాత్రులకు సహాయపడే వారికి ఎటువంటి ఇబ్బం దులు కలిగించ వద్దని మెడికల్, పోలీస్ అధికారులను కోరారు. అలాగే ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులకు సహాయపడే గుడ్ సమరిటన్ లకు రూ. 5,000/- ఆర్థిక సహాయం అందించబడుతుందని, ఈ విషయం ప్రజలకు తెలియజేయాలని అధికారులను కోరారు. రహదారి భద్రత లో భాగస్వాములు అయిన పోలీస్, రవాణా, మెడికల్ అండ్ హెల్త్, ఇంజినీరింగ్ డిపార్టుమెంట్స్ కలిసి పనిచెయ్యాలని కోరారు. ఈ సమావేశం లో అడిషనల్ ఎస్. పి. విఠలేశ్వర్, డి టి ఓ టి.కె.పరంధామ రెడ్డి, డి ఎం హెచ్ ఓ ఎస్. విజయమ్మ బాపట్ల, చీరాల, రేపల్లె డి.ఎస్.పి లు, బాపట్ల, చీరల, అద్దంకి మునిసిపల్ కమిషనర్స్, నేషనల్ హై వే అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఆర్.టి.సి డిపో మేనేజర్, బాపట్ల రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభమైన పెన్షన్ల వెరిఫికేషన్



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో మంచానికే పరిమితమైన వారికి ఇచ్చే పెన్షన్లు పొందుతున్న వారి వెరిఫికేషన్ ప్రభుత్వం నిర్దేశించిన డాక్టర్ల బృందం స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి, డాక్టర్ చైతన్య దీపకుల ఆధ్వర్యంలో మంగళవారం నాడు పెన్షన్ల వెరిఫికేషన్‌ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా అల్లినగరం, బ్రాహ్మణపల్లి, చింతలపల్లి గ్రామపంచాయతీలోని పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులను డాక్టర్లు వెళ్లి వారి శారీరక పరిస్థితిని వారికి మంజూరైన సర్టిఫికెట్లను వివరాలను సేకరించి వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ మూడు గ్రామపంచా యతీలో సుమారు 24 మందిని పరిశీలించామని ఇంకా మండలంలో 22 మందిని వెరిఫికేషన్ చేయాల్సి ఉందని కావున ఆయా గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం నుండి నెలకు 15000 పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు రేపు బుధవారం కూడా వెరిఫికేషన్ ఉంటు న్నందున తప్పక ఎవరి గృహాల వద్ద వారు ఉన్నట్లయితే డాక్టర్ల బృందం వచ్చి వెరిఫికేషన్ చేయడం జరుగుతు ందని, ఉదయం 9 గంటల నుండి వెరిఫికేషన్ ప్రారం భమవుతుందని, అలాగే ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ కార్యదర్శిలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి వెరి ఫికేషన్ మండలంలో సజావుగా జరిగేలా చర్యలు తీసు కోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ హర్ష, డాక్టర్ విజయచంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంగోలు ఆర్డీవోను ఘనంగా సత్కరించిన టిడిపి నేత కోనూరి




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న మంగళవారం నందనవనం గ్రామంలో వావిల వారి కండ్రికకు ఈ సర్వే పై గ్రామ సభకు హాజరుకాగా ఇంతలో ఆ గ్రామ టిడిపి నాయకుడు కోనూరి సుబ్బారావు ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్నకు శాలువాతో ఘనంగా సత్కరించారు. మీరు వచ్చిన తర్వాత వీలైనంత త్వరలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని కోనూరు సుబ్బారావు మరోసారి ఆర్డీవోకు వివరించారు.

## విశాఖ ఉక్కు కర్మాగారానికి పూర్వ వైభవం

# చంద్రబాబుతోనే: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: విశాఖ ఉక్కు కర్మాగారని అప్పటి కాంగ్రెస్ నుండి 2019-2024 మధ్యలో జగన్ మోహన్ రెడ్డి భారీ నుండి కాపాడిన ఘనుడు చంద్ర బాబు నాయుడు అని విశాఖ ఉక్కు కర్మాగారానికి పునర్వైభవం తీసుకురావడంలో చంద్రబాబు పాత్ర ఎంతో ఉందని, జగన్మోహన్ రెడ్డి కేసుల మాఫీ కోసం విశాఖ ఉక్కుని అమ్మకానికి పెడితే, చంద్రబాబు రాష్ట్రానికే మణిహారమైన ప్లాంట్ ను కాపాడేందుకు అహర్నిశలు శ్రమించారని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికే మణిహారమైన విశాఖ ఉక్కు కర్మాగారం పునరుజ్జీవానికి, కేంద్రప్రభుత్వం అందించిన ఆర్థిక ప్యాకేజీ వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదల, కృషి ఎంతో ఉన్నాయని చెప్పడానికి గర్విస్తున్నాను అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అన్న నానుడిని శాశ్వతం చేస్తూ, ఆంధ్రులందరూ గర్వంతో ఛాతీ ఉప్పొంగేలా చేసిన ఘనత ప్రజల ప్రభుత్వమైన కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది అనడం ఎంతమా త్రం అతిశయోక్తి కాదు. ప్లాంట్ పునర్వైభవానికి చేయూత నివ్వాలని కార్మికులు రోడ్డెక్కి, ధర్నాలు చేసినా జగన్ సర్కార్ ఖాతరుచేయలేదు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం లోకి వచ్చింది మొదలు పోలవరం, అమరావతి నిర్మాణాలతో పాటు విశాఖ ఉక్కు కర్మాగారం పునరుజ్జీవంపై దృష్టిపెట్టింది. చంద్రబాబు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ ప్రధాని, కేంద్రమంత్రులకు విశాఖ ఉక్కును ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తులు ఫలించాయి. నేడు అదే ప్లాంట్‌కు పునరుజ్జీవం కల్పించి, పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కేంద్ర సాయం సాధించింది చంద్రబాబే. అప్పుడైనా ఇప్పుడైన,మరెప్పుడైనా రాష్ట్ర గౌరవాన్నిహక్కులను కాపాడేది చంద్రబాబునాయుడే అనడంలో ఎలాంటి సందేహం లేదు. జగన్మోహన్ రెడ్డి ఆయన పార్టీ కేవలం ఉనికికోసం, రాజకీయ ప్రాపకం కోసం చేసే దుష్ప్రచారాన్ని ప్రజలు ఎప్పటికీ నమ్మరు అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి

# 'సూర్య' కథనానికి స్పందన



కొండేపి, మేజర్‌న్యూస్: నేటి దినపత్రిక సూర్యలో మంగళవారం ప్రచురితమైన 'మురికి కూపాల్లో పల్లెలు పట్టించుకోని అధికారులు' అనే శీర్షికతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మంగళవారం మండలం లోని పెరిదేపి గ్రామంలోని యస్సీ కాలనీలోని ప్రతి గృహాన్ని సందర్శించి జ్వరపీడితులను గుర్తించి వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డియం హెచ్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైడు కాల్వలలో పేరుకు పోయినటువంటి మురికిని వెంటనే తొలగించాలని పంచాయతీ అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు గ్రామంలో పూర్తి సమాచారాను ఎప్పటికప్పుడు ఎయిన్‌యంలు ఆశా వర్కర్లు సంబంధిత వైద్యులకు తెలియజేయాలన్నారు. గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి వారికి సీజనల్‌గా వచ్చే వ్యాదులు పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోనే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఆర్‌యంపిలు తెలిసి తెలియని వైద్యంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు తమ దృష్టికి వచ్చినట్లు తెలియజేశారు. త్వరలో వారితో సమావేశం ఏర్పాటు చేసి కట్టడి తెస్తామన్నారు పెరిదేపికి సంబంధించిన సమాచారం స్థానిక ఏఎన్ఎం ఆశ వర్కర్ దగ్గర లేకపోవడం జిల్లా అధికారి అడిగిన ప్రశ్నలకు వారు ఇరువురు పొంతన లేని సమాధానం చెప్పడంతో డియంహెచ్ఓ మండిపడ్డారు. చేసే పనిని నిబద్ధతగా జవాబుదారి తనంగా పనిచేయాలని ఆయన అన్నారు. మరల ఇదే విధంగా కొనసాగితే క్షమించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు వైద్యులు డాక్టర్ అనూష ప్రియాంక తదితరులు ఉన్నారు.

# కెవిపియస్ డైరీని ఆవిష్కరించిన కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ కెవిపియస్ డైరీ ఆవిష్కరణ కుల వివక్షవ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ముద్రించిన డైరీ 2025ను ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేవీపీఎస్ సామాజిక సమస్యలపై చేస్తున్న కృషిని అభినందించారు. జిల్లాలో ఉన్నటువంటి సామాజిక రుగ్మతలను, వివక్షత రూపాలను, అంటరానితనాన్ని రూపుమాపటం కోసం ప్రభుత్వం వైపు నుంచి చర్యలు చేపడతా ఉన్నామని సామాజిక సంఘం కెవిపిఎస్ ఇంకా వెలుగులోనికి రానటువంటి విషయాలను ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకురావాలని సాధ్యమైన మేరకు సమస్యల పట్ల స్పందిస్తామని వారు తెలియజేశారు. బి.రఘురామ్ కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ దళిత క్రైస్తవులందరినీ కూడా ఎస్సీలు గానే పరిగణించేవిధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ డైరీ ఆవిష్కరణలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవాజి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేశపోగు మోజేష్, టి.రామారావు, అంగలకుర్తి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భూ సేకరణ చెల్లింపులు పూర్తి చేస్తాం



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జాతీయ రహదారుల భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయం నుండి జాతీయ రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణపై జిల్లా కలెక్టర్ తో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో 20 జిల్లాలలో 87 జాతీయ రహదారులు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో జాతీయ రహదారి నిర్మాణాల భూసేకరణ కు నిధుల కొరత లేదని అన్నారు. బాపట్ల జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో రెండు జాతీయ రహదారులు మంజూరు అయ్యాయన్నారు. జిల్లాలో ఓడరేవు - పిడుగురాళ్ల 167ఏ జాతీయ రహదారి, బెంగుళూరు-విజయవాడ జాతీయ రహదారి 544జి పనులకు భూసేకరణ చేపట్టడం జరిగిందని అన్నారు. రెండు జాతీయ రహదారులకు సంబంధించి మిగిలిన 3.5 కిలోమీటర్ల రహదారులకు భూసేకరణ అవార్డు పాస్ చేయడం జరిగిందని జాతీయ రహదారుల నిర్మాణాల కోసం అవార్డు పాస్ చేసిన భూములకు సంబంధించి నష్టపరిహారం 10 రోజుల్లో రైతులకు చెల్లించడం జరుగుతుందని తెలియజేశారు. బాపట్ల నుండి జిల్లా కలెక్టర్ తో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ జిల్లా రెవెన్యూ అధికారి జి .గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గ ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పేందుకు కమ్యూనిస్టులు కృషి చేయాలి

– మార్క్సిస్ట్ సంపాదకులు ఎస్.వెంకట్రావు పిలుపు –




ఒంగోలు, మేజర్‌న్యూస్ : లెనిన్ శత వర్ధంతి ముగింపు సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెట్టుబడి - ప్రజాస్వామ్యం అనే అంశంపై మంగళవారం సుందరయ్య భవనంలో సెమినార్ జరిగింది. ఈ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్. మాబు అధ్యక్షత వహించారు. మార్క్సిస్ట్ సంపాదకులు ఎస్. వెంకట్రావు మాట్లాడుతూ రష్యాలో లెనిన్ రాజకీయాల్లోకి వచ్చి అనేక పోరాటాలు చేసే సమయంలోనే అనేక రచనలు చేశారని తెలిపారు, లెనిన్ విశ్లేషణాత్మక రచనలలో ప్రజాస్వామ్యం గురించి అద్భుతంగా వివరించార ని తెలిపారు. ప్రజలందరి రాజ్యాంగం అనేది ఒక బూటకం శుద్ధ రాజ్యాంగం అని లెనిన్ విశ్లేషించారు. ప్రజలను దోచుకునే దోపిడీదారులను రక్షించడానికి ఈ శుద్ధ రాజ్యాంగం. ప్రజాస్వామ్యం ఉంటుందని లెనిన్ చెప్పారనీ తెలిపారు, బూర్జువా పెట్టుబడిదారులు హక్కులను కాపాడేందుకే ఈ రాజ్యాంగం ఈ ప్రజాస్వామ్యం ఉందన్నారు కార్మిక వర్గ రక్షణకు ఏ మాత్రం ఉపయోగపడమన్నారు. కార్మిక నియంతృత్వం బూర్జువ పెట్టుబడి దారులకు నియంతృత్వం అన్నారు కార్మిక వర్గానికి నియంతృత్వం కాదని లెనిన్ తెలియజేశారు ఇలాంటి రాజ్యాంగం వల్ల ఏర్పడిన ప్రజాస్వామ్యం స్వచ్ఛమైన ప్రజాస్వామ్యం కాదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు మాట్లాడుతూ మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని సోవియట్ యూనియన్‌కే పరిమితం కాదని ప్రపంచవ్యాప్తంగా అమలు చేయవచ్చని లెనిన్ నిరూపించాడు. ముందుగా లెనిన్ చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై. సిద్దయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఎం అవార్డులకు ప్రతిపాదన వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: పీఎం అవార్డ్స్ కోసం తగిన ప్రతిపాదనలతో వివరాలను వెబ్సైట్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలపై మంగళవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 2022 ఏప్రిల్ నెల నుంచి 2024 డిసెంబరు నెలాఖరు వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన వివరాలతో సమగ్ర నివేదికలను రూపొందించా లని అధికారులకు ఆమె దిశా నిర్దేశం చేశారు. పీ.ఎం అవార్డుల కోసం మొత్తం మూడు కేట గిరీలలో 14 అంశాలకు సంబంధించిన వివరాలను సంబంధిత సైట్‌లో నమోదు చేయాల్సి ఉన్నది. హర్ ఘర్ జల్ యోజన, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, పిఎం విశ్వకర్మ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పిఎం స్వానిధి, సక్షం అంగన్వాడి, పోషన్ అభియాన్, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన, మిషన్ ఇంద్రధనస్సు, రైతులు, మత్స్యకారులు, పశు పోషకులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పథకం అమలు చేస్తున్న వివరాలను కేంద్ర ప్రభుత్వానికి సవివరంగా తెలియ చేయాలని ఆమె ఆదేశించారు. అదేవిధంగా యాస్పిరేషనల్ బ్లాక్ అభివృద్ధి కింద ఎర్రగొండపాలెం ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులను, వినూత్న కార్యక్రమాల కింద జిల్లాలో అమలు చేస్తున్న బంగారు బాల్యం, మార్గదర్శిని కార్యక్రమాలను కూడా సమగ్రంగా నివేదించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఓ వెంకటేశ్వర్లు, డి.ఎం.హెచ్.ఓ టి. వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ సూరిబాబు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీ రాణి, జిల్లా విద్యాధికారి కిరణ్ కుమార్, ఐ.సి.డి.ఎస్ పీ.డి హేనా సుజన్, ఏపిసిపిడిసి ఎల్ ఎస్.ఈ కట్టా వెంకటేశ్వర్లు, విపత్తుల నిర్వహణ విభాగ డిపిఎం మాధురి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నందనవనంలో రీసర్వే ప్రారంభం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామంలో వావిలావారి కండ్రిక గ్రామంలో తాసిల్దార్ బి.జనార్దన్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సర్వే వల్ల ఎంతోమంది రైతులకు పలు భూ సమస్యలపై పెండింగ్లో ఉన్న ఈ సర్వేలను సమస్యలు పరిష్కారం అవుతాయని మరోసారి గుర్తు చేశారు. జరగకుండా సమస్యను వీలైనంత త్వరలో పరిష్కారం అవుతాయన్నారు. భూములలో వారి విధానాలు రీ సర్వే ద్వారా సమస్య పరిష్కార మార్గం అవుతాయని రైతులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ గ్రామ సభకు మండల ప్రత్యేక అధికారి భాస్కర్, మండల సర్వేర్ వై.బాబురావు, మాల్యాద్రి పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఎస్సై కె.మాధవరావు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ఆటోలలో అదనపు ప్రయాణికులను ఎక్కించటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని ఇటీవల ఆటోలలో ప్రయాణించేవారు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని ఆటో డ్రైవర్లు నియమాలు పాటించి డ్రైవింగ్ చేయాలని అన్నారు. అలాగే ఎనక వైపున డోర్లు మూసి ఉంచి ప్యాసింజర్‌ను ఎక్కించకుండా చూడాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బొబ్బ వ్యాధికి ఉచిత టీకాలు



కొండేపి, మేజర్‌న్యూస్: గొర్రెల్లో వచ్చే బొబ్బ వ్యాధి నివారణకు ఉచితంగా టీకాలు వేస్తున్నట్టు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రవి కుమార్ తెలిపారు. మండలంలోని పెదకండ్లగుంట గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఎద్దులు, ఆవులకు ముద్ద చర్మవ్యాధి నివారణకు టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జివిఓ రవికుమార్‌తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్మృతి వనం సందర్శించిన మాజీ మంత్రి నాగార్జున



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: విజయవాడలోని స్వరాజ్య మైదానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సామాజిక న్యాయ మహా శిల్పం, భారతరత్న డా.బి.ఆర్.అంబేడ్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం, స్మృతివనం నిర్మించుకొని ప్రారంభోత్సవం జరుపుకొని ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా మంగళవారం మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే మెరుగు. నాగార్జున స్మృతి వనాన్ని సందర్శించారు. వీరితోపాటు మాజీ ఎమ్మెల్యేలు దేవినేని అవినాష్, వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పండిత గానాల రామ్మూర్తి జయంతి



పంగులూరు, మేజర్‌న్యూస్: జె పంగులూరు మండలం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పండిత గానాల రామ్మూర్తి యొక్క 133వ జయంతి కార్యక్రమాన్ని రాణింగవరం గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు చేసి కేక్ కటింగ్ చేసి అందరికీ తినిపించారు. గానాల రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో వారు చేసినటువంటి కృషిని కొనియాడుతూ పలువురు విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలందరూ మాట్లాడారు. విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు. తక్కెళ్ళపాటి రామకృష్ణ. సాంబశివరావు, రవిచంద్ర చారి, కోల్లపూడి సురేష్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంపై సమీక్ష



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో ఉపాధిహామీ పథకం కింద చేపడుతున్న పనులు ఇతర కార్యక్రమాలపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ యం. రంగ సుబ్బరాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధిపనులు చేపట్టి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పని కల్పించడానికి సిబ్బంది కృషిచేయాలని అదేవిధంగా ఉపాధి పనుల్లో అవినీతి అక్రమ మస్టర్లు ఎటువంటి పొరపాట్లు లేకుండా సిబ్బంది బాధ్యతగా పనులు చేయించాలని ఎంపిడిఓ అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఉపాధి పనులకు సంబంధించి ప్రణాళికలు తయారు చేసుకుని ప్రజలకు గ్రామానికి ఉపయోగపడే విధంగా పనులు చేపట్టి ప్రభుత్వ లక్ష్యసాధనకు సిబ్బంది బాధ్యతగా కృషిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉపాధి పథకం మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అపోలో హాస్పటల్ ఉచిత వైద్య శిబిరం

చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గం ఎమ్మెల్యే యంయం కొండయ్య సహకారంతో కావూరి వారి పాలెం పంచాయతీలోని అపోలో హాస్పిటల్ ఉచిత మెడికల్ క్యాంపు చీరాల మండల పార్టీ ఉపాధ్యక్షుడు మంచాల చినరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిపారు. ఈ కార్యక్రమంలో 250 మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా కావూరివారి పాలెం పంచాయతీ పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించిన మా ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, డాక్టర్లకు, కావూరి వారిపాలెం పంచాయతీ ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ధన్యవాదాలు తెలియచేశారు.

## పెండింగ్ కేసులను పరిశీలించిన సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు



నగరం, మేజర్‌న్యూస్ : స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయాన్ని జిల్లా ప్రొహిబిషన్ అసిస్టెంట్ సూపరిం టెండెంట్ బి. వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం పొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయ పరిధిలోని రికార్డులను విధిగా నిర్వహించాలని, స్టేషన్ పరిధిలోని జిసిఆర్ కేసులు, ఎన్‌డిపిఎల్, ఎన్‌డిపిఎస్, డిపిఎల్ కేసులతోపాటు పెండింగ్ కేసులను పరిశీలించి తగు సూచనలు ఆయన చేశారు. 3వ విడత చలానా వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత నెలలో జరిగిన మద్యం అమ్మకాలు, నిల్వలపై ఆయన ఆరా తీశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించనున్న నవోదయం 2, బైండోవర్ కేసులను, కొన్ని దినపత్రికల్లో వచ్చిన మేజర్‌న్యూస్ కాదు ప్రజల వద్దకే మద్యంపై వచ్చిన కథనాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భూములు కలిగిన ప్రతిరైతు తమ రైతుసేవా కేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ రైతులకు సూచించారు. మంగళ వారం మండలంలోని పిల్లిపల్లి సిఎస్ పురం గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కంది,వరి,జొన్న పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణకు పలు సూచనలు చేశారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించి రైతుసేవా కేంద్రాల్లో రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే తమ చరవాణికి గుర్తింపు నెంబర్ వస్తున్నట్లు ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ గుర్తింపు నెంబర్ అవసరమని రైతుసంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టినట్లు ఏవో వివరిం చారు. ఈకార్యక్రమంలో ఏవో సంపత్ కుమార్, ఎఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది జి.రామశారద, పి.రవి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ అసంఘటిత కార్మికులుగా నమోదు చేసుకోవాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ అసంఘటిత కార్మికుల నమోదుకు అర్హు లని మండల పరిషత్ అభివృద్ధి అధికా రిని నర్రా నాగ లక్ష్మి తెలియజే శారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మండలములోని భవన నిర్మాణ కార్మికులు, మత్స్య కారులు, ఆశ కార్యకర్తలు, అంగ న్వాడీ కార్యకర్తలు, వలస కార్మికులు, రొయ్యలు చాపల చెరువుల వద్ద కాపలాదారులు, ఇటుక బట్టీ లో చేసేవారు, ఉపాధి హామీ పథకం కూలీలు, రిక్షా కార్మికు లు, వ్యవసాయ కూలీలు, చిరు వ్యాపారు దారులు, ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చునన్నారు. పోస్టల్ లో, సచివాలయం వద్ద గాని, కస్టమర్ సర్వీస్ సెంటర్ వద్ద గాని, ఏదైనా ఇంటర్నెట్లో నమోదు చేసుకు న్న వారం దరికీ ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు పూర్తి అంగవైక ల్యం సంభవిస్తే రూ 2 లక్షలు పాక్షిక వైకల్యానికి రూ1 లక్ష రూపాయలు పారిశోతకంగా లభిస్తాయని ఆమె తెలియజేశారు.

## సైనిక్ వెల్ఫేర్ క్యాలెండర్ అందుకున్న తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: గుంటూరులోని జిల్లా సైనిక వెల్ఫేర్ కార్యాల యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సైనిక్ వెల్ఫేర్ ఆంధ్ర ప్రదేశ్ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు కి అందించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా, సూపరింటెండెంట్ ఆనందరావు.

## పశురైతుల సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం పాడిపశు రైతుల సంక్షేమాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకాశంజిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటిగోపి అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నపు నాయునిపల్లె గ్రామంలో పశుఆరోగ్య శిబిరాన్ని తోడేటి గోపి, పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ అధ్వర్యంలో ప్రారం భించారు. ఈ సందర్భంగా గ్రామంలో గొర్రెలు, మేకలు, గేదెలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అనంతరం షీప్ సొసైటీ చైర్మన్ గోపి మాట్లాడుతూ గొర్రెల పెంపకందారులు ముందస్తుగా అంటువ్యాధులు ఇతర వ్యాధులు సోకకుండా నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని గొర్రెల పెంపక దారుల కోసం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసిం హారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి సమీపంలో గొర్రెల మార్కెట్ యార్డు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాషీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి, పశువైద్యాధికారి డాక్టర్ మునీర్, సర్పంచ్ వై.సుబ్బయ్య, వెంకటనారాయణ, సిబ్బంది నూర్జహాన్, గౌసియా, హనుమంతు, శివనారా యణ, వెంకటేశ్వర్లు, నవీన్, వినీత్ బాబు, రైతులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్య పొదుపు మహిళల వాలంటీర్లకు శిక్షణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులలో నిరక్షరాస్యులను ఉల్లాస్ సర్వేలో గుర్తించి వారికి అక్షరాభ్యాసం నేర్పించడానికి నియమించిన వాలంటీర్లకు గ్రామైఖ్య సంఘం ప్రతినిధు లకు మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ, పలువురు అధికారులు మాట్లాడుతూ పొదుపు సంఘాలలో నిర్లక్ష్యరాసులలో వయస్సులో పెద్దవారు కాబట్టి ఓర్పుస హనంతో అక్షరాభ్యాసం నేర్పించాలని ప్రతిరోజూ సాయంత్రం రెండుగంటల పాటు వాలంటీర్లు అక్షరాలు రాయించాలని అవసరమైన పక్షంలో గ్రామంలో అంగన్వాడీ సిబ్బందిని సమన్వయం చేసుకుని గ్రూపులలో నిరక్షరాస్యులకు అక్షరాభ్యాసం చేయించి ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా గ్రామైఖ్య సంఘం ప్రతినిధులు, ఉల్లాస్ వాలంటీర్లు కృషిచే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యం.ర ంగసుబ్బరాయుడు, వెలుగు ఎపియం యం.లక్ష్మీ నారాయ ణ, వయోజనవిద్య సూపరవైజర్ ఆర్.వెంకట ేశ్వరరెడ్డి, వెలుగు సిసిలు యం.నారాయణమ్మ, టి.కాశయ్య, డి.సుబ్ర హ్మణ్యం, కె.శ్రీనివాసులు, వెలుగు సిబ్బంది, గ్రామైక్య సంఘ ప్రతినిధులు, పొదుపు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరం: వైద్యాధికారి హెమప్రియ



నిజాంపట్నం, మేజర్ న్యూస్: రైతులందరూ బహు వార్షిక పశుగ్రాసాలు సాగును ఉపయోగించాలని వెటర్నరీ ఏడి రైతు లకు సూచించారు. మండలంలోని బొర్రా వారి పాలెం లో మంగళవారం పశు వైద్య ఉచిత ఆరోగ్య శిబిరా న్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ఏడి పాల్గొని మాటా ్లడుతూ పెయ్యి దూడల పెంపకం యొక్క యాజమాన్య పద్ధతులు పశు కిసాన్ క్రెడిట్ కార్డుల గురించి రైతులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో 200 గేదెలకు, 39 గోడలకు, 100 గొర్రెలకు, 50 కోళ్ళకు, పురుగు మందు లు అందిం చారు. మరియు 39 పశువులకు గర్భకోషక వ్యాధి చికిత్సలను అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి .నాంచారయ్య, సహాయ సంచకులు రేపల్లె, స్థానిక సర్పం చ్ కేసర ముత్యా లమ్మ సోమయ్యలు, ఎంపీటీసీ బి సురేంద్ర బాబు, సంఘం డైరీ సొసైటీ అధ్యక్షులు బర్రా పిచ్చన్న, స్థానిక పశు వైద్య అధికారిణి హెమ ప్రియ, పాల్గొన్నారు. ఈ సందర్భముగా 100 జామ మొక్కలను రైతులకు అందజేశారు.

## ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా క్యాట్ ఒలంపియాడ్ (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్)లో అద్దంకి పట్టణం లో గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరిచారు. 47 మంది విద్యార్థులు వారి అత్యుత్తమ ప్రతిభను చూపారు.పాఠశాల ఆవరణలో మంగళవారం సాయంత్రం అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రవీంద్ర బాబు మాట్లాడుతూ అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన 47 మంది విద్యార్థులలో ఆరుగురు విద్యార్థులు నగదు బహుమతి తో పాటు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ ను కైవసం చేసుకున్నారు. ఈ బయుమతులు అందుకున్న విద్యార్థులు 6వ తరగతికి చెందిన తోట సిద్ధార్థ, కే. మురళి, 7వ తరగతికి చెందిన తోట రోహిత్ వెంకట మధురియే, 8వ తరగతి కి చెందిన భైరపునేని హర్షితా చౌదరి, సత్య జయదీప్, సాత్వికా నాగసూరి ఉన్నారు. మిగిలిన వారిలో 25 మంది మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ గెలుపొందగా, 16 మంది మెరిట్ సర్టిఫికెట్స్ ను అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు కె.రవీంద్ర బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.ఎం అంజయ్య, ఆర్. ఐ అనీల్ కుమార్, కో- ఆర్డినేటర్ శ్రీనివాస్ రావు, వైస్ ప్రిన్సిపాల్ అంజూమ్, డీన్ కోటయ్య, సి. బ్యాబ్ ఇంచార్జ్ గిరిబాబు, తదితరులు ఉన్నారు.

## ఉభయ దేవాలయాల హుండీల లెక్కింపు ఆదాయం రూ.30,63,593లు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకంలో స్వయం భుగా వెలసిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఆలయాల్లోని కానుకల హుండీల లెక్కింపు కార్యక్రమం సోమవారం అమ్మవారి ఆల యంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి డి.రజనీకుమారి ఆధ్వర్యంలో కానుకల లెక్కింపు జరిగింది. ఉభయ దేవాల యాలలో భక్తులు హుండీలో వేసిన కానుకలు నాలుగు నెలలు 24 రోజులకు వచ్చిన ఆదాయము 30 లక్షల 63 వేల 593 రూపాయలు ఆదాయం వచ్చింది ఇం దులో శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి హుం డీ ఆదాయము 10 లక్షల. 93 వేల 6 వందల 76 రూపా యలు. అమ్మవారి హుండీ ఆదాయము 18 లక్షల 73 వేల 825 రూపాయలు కాగా అన్నదానానికి 96 వేల 92 రూపా యలు ఆదాయము వచ్చిందని దేవస్థానం కార్యనిర్వ హణాధికారిణి డి.రజనీ కుమారి తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో మార్కాపురం డివిజన్ పర్యవేక్షణ అధికారి బి.నాగమల్లేశ్వ రరాజు, 50 మంది మహిళలు, భక్తు లు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా దేవస్థానం పాలకమండలి సభ్యులు దేవస్థానం సిబ్బంది, పోలీసులు, స్థాని క వీఆర్వో ఎస్.వెంకటలక్ష్మి, ఆలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జవ్వాజి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలం దరిమడుగు గ్రామంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన పశువైద్య శిబిరాన్ని మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామా నుజుల రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ బి.చిన్న బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ గొర్రెలకు, మేకలకు, దూడలకి, నట్టల నివారణ, గేదెలకు, గర్భకోశ వ్యాధులకు సంబం ధిత వ్యాధులకు మందులను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్జలకొండ పశువైద్యాధికారి వి.అశోక్ కుమార్, ఇడుపూరు గ్రామీణ పశు వైద్యశాల జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పి.అనిత, గోపాలమిత్ర వి.సుబ్బారావు, యానిమల్ హస్బండ్రీ అసిస్టెంట్లు సాయితేజ, తేజస్విని, అటెండర్ ఎస్.కోటిరెడ్డిలు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో 438వ రక్తదాన కార్యక్రమం



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో 438వ రక్తదాన కార్యక్రమం అద్దంకి పట్టణంలో మంగళవారం జరిగింది. రక్తహీనత సమ స్యతో బాధపడుతున్న నర్రావారి పాలెం కు చెందిన పూసపాటి శివపార్వతి కి వైద్యులు అత్యవసరంగా ఓ పాజిటి వ్ రక్తం ఎక్కించ వలసినదిగా తెలిపారు. ఆ మేరకు రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకర రావు ప్రోత్సాహంతో సాఫ్ట్వేర్ ఇంజనీర్ నెల్సంకి వెంకటేశ్వర్లు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్య క్షులు ట్రెజరర్ మలాది శ్రీనివా సరావు, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీని వాసరావు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: మొక్కజొన్న లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు.మండలంలోని వెంకటాపురం, విప్పర్ల వారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మొక్క జొన్న లో కత్తెర పురుగు గమనించడం జరిగిందని నివారణ కొరకు ఎమమెక్టిన్ బెంజోఏట్ 100గ్రా ఎకరాకు పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో సర్పంచ్ పాకనాటి అంజిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు సీత, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ప్రపంచానికి ఆదర్శం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని రామకృష్ణ ధ్యాన మందిరం నందు తిథి నక్షత్రాల ప్రకారం స్వామి వివేకానంద జయంతి ఘనంగా పూనూరు హనుమంతారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1500 సంవత్సరాలకు సరిపడ జ్ఞానాన్ని ప్రపంచానికి అందించారన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు యువతకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణ రెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమర యోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ బ్రహ్మారెడ్డి, వెంకటరామిరెడ్డి, వీరారెడ్డి, మల్లారెడ్డి రామకృష్ణ ధ్యానమందిరం అధ్యక్షులు పోలయ్య, రామ చంద్రారెడ్డి, వంగల ప్రసూనలక్ష్మి లింగారెడ్డి, మార్కాపురం రాంభూపల్ రెడ్డి, రమేష్ రెడ్డి పాల్గొన్న భక్తులకు విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఈదుల రంగారెడ్డి భోజనం ఏర్పాటు చేశారు. అనేకమంది మహిళా భక్తులు, పురుషులు పాల్గొన్నారు.

## కొండపి, అనకర్లపూడి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'



కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని కొండపి, అనకర్లపూడి గ్రామాల్లో కొండపి మండల వ్యవసాయాధికారి డి.విజయకుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి క్షేత్ర స్థాయిలో రబీ సీజన్‌లో వేసినటువంటి కంది పంట పరిశీలించి తగు సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకట నారాయణ, భరత్ కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి రంగోత్సవ్ పోటీల్లో మండల విద్యార్థి ప్రతిభ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని మైనంపాడు ప్రభుత్వ డైట్ కళాశాలలో ప్రిన్సిపాల్ సోమాసుబ్బారావు అధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి రంగోత్సవ్ పోటీల్లో మండలంలోని అంబవరం హైస్కూలులో 9వ తరగతి చదువుతున్న గంధం ప్రవీణ్ కుమార్ ఉత్తమప్రతిభ కనబరచి జిల్లాస్థాయి రెండవస్థానంలో రాణించి ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థి ప్రవీణ్ కుమార్ అంబవరం హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు హనుమంతరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

# నిరక్షరాస్యులైన మహిళను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకే ఉల్లాస్

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల**



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: నిరక్షరాస్యులైన డ్వాక్రా మహిళలను అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు ఉల్లాస్ ఎంతో దోహద పడుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కందు నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మార్కాపురంలో ఉల్లాస్ (వయోజన విద్య )పోస్టర్ బుక్స్ ను ఆవిష్కరించారు. చదువు లేని మహిళలకు సాయంత్రం పూట ఉచితంగా విద్యను నేర్పించడం జరుగుతుందని వెలుగు ఏపీఎం బి.సుధాకరరావు అన్నారు.మొదటి విడుదగా 1146 మందినీ అక్షరాశులుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఏపిఎం, వయోజన విద్య సూపర్వైజర్ చెన్నారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు సాయిలు, లక్ష్మీరెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో 'గానాల రామమూర్తి'కి ఘననివాళులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండల విశ్వ బ్రాహ్మణ సంఘం ఆద్వర్యంలో ఆంధ్రప్రదేశ్ చెన్నై రాష్ట్రం ఉన్న సమయంలో చట్టసభలలో ఎమ్మెల్సీగా సేవలందించిన పండిత గానాల రామమూర్తి 133వ జయంతిని మంగళవారం మండల విశ్వబ్రాహ్మణ కార్యవర్గం ఆఫీసులో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యవర్గ సబ్బులు శిద్దు రమేష్, సానల మల్లిఖార్జున్ మాట్లాడుతూ గానాల రామముర్తి విశ్వబ్రాహ్మణ వర్గీయులకు చేసిన సేవలు, ఓసీలుగా ఉన్న మన సంఘీయులను బీసీలుగా చేర్చటానికి ఎమ్మెల్సీగా చట్టపభల్లో బిల్లును ప్రతిపాదించి దానికి నెగ్గించారు. ఈ కార్యక్రమంలో శిద్దురమేష్, గోనుగుంట శివ, సి.హెచ్.చిన్నకృష్ణ, సానల మల్లికార్జున్, పి. బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో ముగిసిన వర్క్‌షాప్



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో డేటా అనలటిక్స్ యూజింగ్ పవర్ బిఐ అనే అంశంపై కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు, అలాగే కంప్యూటర్ సైన్స్ ఎమర్జింగ్ విభాగాలకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్‌పై వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు మాట్లాడుతూ, ప్రముఖ దిగ్గజ సాఫ్ట్ వేర్ సంస్థ ఐబీఎం, మాస్టర్ ట్రైనర్ ఏలూరి నరేంద్ర ఈ వర్క్ షాప్‌కు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పై అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ వర్క్ షాప్ ఏపీఎస్ఎస్డిసి, ఐబిఎం, ఎడ్యునెట్ సంస్థల సహకారంతో కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ వర్క్‌షాప్ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ పి.హరిణి, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ సి.హరికిషన్, ఐఓటి విభాగాధిపతి డాక్టర్ ఎస్.ఇంద్రనీల్, డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కె.సుబ్బారావు, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి డాక్టర్ రమేష్, ఏపీ ఎస్ఎస్డిసి కోఆర్డినేటర్ ఎం.ఉమా మహేశ్వరరావు, ఏపీ ఎస్ఎస్‌డిసి స్పాక్ డాక్టర్ ఏ.తిరుపతయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చీమకుర్తి నాగేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సహాయం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ కళాపరిషత్ 25వ వసంతోత్సవం సందర్భంగా నాలుగో రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ హాజరైయ్యారు. ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు, ప్రజానాట్య మండలి సీనియర్, రంగస్థల ప్రముఖులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న), పరిషత్ ప్రముఖులు అన్నమనేని ప్రసాద్, ఇతర ప్రముఖుల సమక్షంలో జీజీకే (గుమ్మడి గోపాలకృష్ణ) ఫౌండేషన్ తరపున పద్యనాటక దిగ్గజం స్వర్గీయ చీమకుర్తి నాగేశ్వరరావు కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించారు. జీజీకే ఫౌండేషన్ సలహాదారు డాక్టర్ కృష్ణయ్య సహృదయతతో చీమకుర్తి సతీమణి చీమకుర్తి వెంకాయమ్మ చేతికి గుమ్మడి రూ. 25వేల నగదును అందించారు.

## ఉచిత పశు వైద్యశిబిరం



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలం లోని మక్కెన వారిపాలెం గ్రామంలో మంగళవారం పశు వైద్య శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పశువులకు సంబం ధించిన అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు శిరీష గ్రామ పెద్దలు గోరంట్ల ఎల్లమంద మాజీ జెడ్పిటిసి తెల్ల శ్రీనివాసరావు గోరంట్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## 'చీమకుర్తి నాగేశ్వరరావు'కు ఘన నివాళులు

చీమకుర్తి, మేజరన్యూస్: ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో సత్యహరిచంద్ర పాత్రధారిగా ఎంతో ప్రజా ఆదరణ పొంది ఎన్నో అవార్డులు అందుకున్న కీ!!శే!!చీమకుర్తి నాగేశ్వరావు వర్ధంతి సందర్భంగా స్థానిక చీమకుర్తి లోని పోలీస్ స్టేషన్ వద్ద గల చీమకుర్తి నాగేశ్వరావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ప్రముఖ వైద్యులు బి. జవహర్ గారు, చలువాది బదిరి నారాయణ, వై ఎస్ భారతి సేవా సమితి అధ్యక్షురాలు పాటిబండ్ల రాజా సులోచన, చీమకుర్తి జడ్ పి టి సి సభ్యులు వేమా శ్రీనివాసరావు,కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బండ్ల డేవిడ్ మాస్టర్, అనాధ ఆశ్రమం వ్యవస్థాకులు ఖాదర్ బాషా,ప్రజా కవి పిన్నిక శ్రీనివాసరావు,రెడ్ డ్రాప్ ఫౌండేషన్ వ్యవస్థపకులు ఇస్తర్ల శంకర్ బహుజన, యమ్ ఆర్ పి ఎస్ నాయకులు చింతలపాలెం యలమంద బాబు, హారనాధ్ బాబు, నాగేశ్వరావు గారి కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఆముదాలపల్లి, అన్నవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని ఆముదాల పల్లి, అన్నవరం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా దర్శి వ్యవసాయ సంచాలకులు కె.బాలాజీ నాయక్ రైతులతో ముఖాముఖి నిర్వహించారు.రైతులు అందరూ తప్పనిసరిగా రబీలో వేసినటువంటి పంటలను పంట నమోదు చేయించుకోవాలని చేయించుకున్న వాటికి తప్పని సరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి అరుంధతి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఫార్మర్ రిజిస్టర్ ప్రారంభం

**వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు**

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్ష్మక్క పల్లి కొండారెడ్డిపల్లె గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంట పొలాల్లో రైతులతో మండల వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ పంట జరిగిన రైతులందరూ ఈకేవైసీ కూడా తప్పనిసరిగా చేయించుకొనవలెనని కోరారు. ఉద్యాన శాఖ అధికారి డి.రమేష్ మిరప పంటను పరిశీలించి తగు సలహాలు, సూచనలు తెలిపారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సౌజన్య మాట్లాడుతూ ఈ నెల 30వ తేది వరకు గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని పశుపోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సహాయక సిబ్బంది దేవేంద్ర, బొర్రయ్య, మల్లికార్జున, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## బిజేపి ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షునిగా శెగ్గం శ్రీనివాసరావు

### అధికారికంగా ప్రకటించిన రాష్ట్ర పార్టీ పెద్దలు

### ప్రకాశంలో పార్టీ బలోపేతమే నా లక్ష్యం: శెగ్గం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షునిగా ఒంగోలుకు చెందిన శెగ్గం శ్రీనివాసరావు నియమితులైయ్యారు. మంగళ వారం నగరంలోని సింధూరు హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిజేపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు బాజీ, రాష్ట్ర నాయకులు కందుకూరి సత్యన్నారా యణలు అధికారికంగా నూతన జిల్లా అధ్యక్షుని పేరును ప్రకటించారు. కేంద్ర కమిటి సూచిన, రాష్ట్ర పార్టీ ఆదేశాలతో జిల్లా నూతన అధ్యక్ష ఎంపిక ప్రక్రియ జరిగింది జరిగిన కార్యక్రమంలో వివరించారు. అనంతరం నూతన అధ్యక్షులు శెగ్గం శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. నాకు ఈ అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. అందరిని కలుపు కుంటూ ముందుకు పోతూ ప్రకాశం జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం నూతన అధ్యక్షునికి పుష్ప గుచ్చాలతో పార్టీ శ్రేణులు అభినందనలు తెలియజేశారు. అనంతరం నగరంలో నూతన అధ్యక్షునితో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమం లో ఇప్పటి వరకు పని చేసిన జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, బాపట్ల ఇన్‌చార్జ్, పూర్వ జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనే యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిజేఆర్ టాలెంట్ టెస్ట్‌లో సాత్విక్ ప్రతిభ

### ఎమ్మెల్యే దామచర్ల చేతులమీదుగా స్కాలర్‌షిప్ సర్టిఫికేట్ ప్రదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: డిజేఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ఒంగోలులోని విక్రమ్ హైస్కూల్ విద్యార్థి జీ. వెంకట సాత్విక్ సత్తాను చాటాడు. పరీక్షలో ప్రతిభను కనబర్చిన సాత్విక్ సోమవారం ఒంగోలులోని నిర్వహిం చిన కార్యక్రమంలో శాసన సభ్యు లు దామచర్ల జనార్ధన్ చేతుల మీదగా స్కాలర్ షిప్ సర్టిఫికేట్‌ను అందుకున్నారు. చదువు బాధ్యతను డిజేఆర్ ట్రస్ట్ చూసుకుంటుందని, బాగా చదవాలని దామచర్ల ఆకాం క్షించారు. విద్యార్థి తల్లిదండ్రులను అభినందించారు. మా స్కూల్‌లో చదువుతున్న విద్యార్థి సాత్విక్



టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చి డిజేఆర్ ట్రస్ట్ ద్వారా స్కాలర్ షిప్ సర్టిఫికేట్‌ను శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ చేతుల మీదగా అందుకోవడం చాలా ఆనందంగా ఉందని విక్రమ్ హైస్కూల్ కరస్పాండెంట్ చిరంజీవి, డైరేక్టర్ నరేంద్ర హర్షం వ్యక్తం చేశారు.

## దామచర్లను మర్యాదపూర్వకంగా కలసిన స్వర్ణగీత కుటుంబ సభ్యులు

పొదిలి మేజర్‌న్యూస్: రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌ని మంగళవారం ఆయన నివాసంలో కలిసిన మాజీ ఏపీ ఫుట్ కార్పొ రేషన్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, ప్రముఖ న్యాయవాది స్వర్ణ వెంకటే శ్వర్లు వారి కుమారుడు డాక్టర్ స్వర్ణ ప్రీతం కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల శ్రీనివాసులు మైనారిటీ ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం, పూజల సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.





## షర్మిలా రెడ్డి నాయకత్వంలోనే రాష్ట్ర కాంగ్రెస్‌కి పూర్వ వైభవం

### – జిల్లా అధ్యక్షులు షేక్ సైదా –

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల రెడ్డి బాధ్య తలు చేపట్టి మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా కేక్ కత్తిరించి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ ఏపీసీసీ చీఫ్‌గా వైయస్ షర్మిల రెడ్డి నేటికీ మొదటి సంవత్సరం దిగ్విజయంగా పూర్తి చేసిందని ఆమె నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తధ్యమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సంతనూతల పాడు, దర్శి అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలు పాలపర్తి విజేష్‌రాజ్, కైపు వెంకటకృష్ణారెడ్డి, వద్దండి మల్లికార్జునరావు, బొడ్డు సతీష్, మన్నం ప్రసన్న రాజు, షేక్ రసూల్, ఉంగరాల శ్రీనివాసరావు, తుమ్మల సుబ్బారావు, సుధీర్ వర్మ, గోరంట్ల కోటేశ్వరరావు, రిటైర్డ్ డీఈవో మధు సూదన్‌రావు, దళిత నాయకులు విజయేంద్ర బహుజన్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో సత్తా చాటాలి: శాప్ ఛైర్మన్ రవినాయుడు





పంగులూరు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత మైన పంగులూరులో ఎస్ ఆర్ ఆర్ అకాడమీ ద్వారా ఉత్తమ శిక్షణ అందిస్తూ అంతర్జాతీయ స్థాయి ఖోఖో క్రీడాకారులుగా తీర్చిదిద్దడం అభినందనీయమని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రం పంగులూరులోని ఎమ్మెస్సార్ అండ్ బి ఎన్ ఎం జూనియర్ కళాశాల లోని ఎస్ ఆర్ ఆర్ అకాడమీలో గత 20 రోజుల నుండి జరుగుతున్న 38వ జాతీయ క్రీడలో పాల్గొనే రాష్ట్ర ఖో ఖో జట్టుకు నిర్వహిస్తున్న కోచింగ్ క్యాంప్ ను రవి నాయుడు సందర్శించారు. అకాడమీకి విచ్చేసిన రవి నాయుడుకు రాష్ట్ర ఖో ఖో సంఘ కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు.

జాతీయ క్రీడలలో విజయం సాధించాలని, వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున నగదు బహుమతితో సత్కరిస్తామని తెలిపారు. ఈనెల ఉత్తరాఖండ్ రాష్ట్రంలోనే హలద్వానీలో 28 నుండి ఫిబ్రవరి 1 వరకు 38వ జాతీయ ఖోఖో క్రీడలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కోచింగ్ క్యాంపుశాపు వారి సహాయ సహకారాలతో రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రపంచ కప్ విజేత పి శివారెడ్డి బంగారు పతకం సాధించి నందుకు కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. అనంతరం షాప్‌ఛైర్మన్ రవి నాయుడుకు రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఛైర్మన్ బాచిన చెంచు గరటయ్య,బాపట్ల డిఎస్డీవో పాల్‌కుమార్, స్కూల్ గేమ్స్ సెక్రటరీ సీనయ్య, నాయకులు బాలిన రామ సుబ్బారావు, టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్, కర్రీ వెంకట సుబ్బారావు, రాయిని వెంకట సుబ్బారావు, జాగర్లమూడి సుబ్బారావు (జే కే సి) చిలుకూరి వీరరాఘవయ్య, కే హనుమంతరావు తదితరులు ఘనంగా సన్మానించారు. జట్టుకు కోచ్‌గా డియల్ రెడ్డి, అసిస్టెంట్ కోచ్‌గా కే అప్పారావు, మేనేజర్‌గా కాశీ విశ్వనాధ రెడ్డి వ్యవహరిస్తారని రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామి రెడ్డి తెలిపారు

### రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

పి శివారెడ్డి (ప్రకాశం), కే రామ్మోహన్( ప్రకాశం), ఏం ఫణి కుమార్ (ప్రకాశం), కే వంశీ (ప్రకాశం), ఆర్ సూరి నాయుడు (ప్రకాశం), ఎస్.కె ఆలీ నవాజ్ (ప్రకాశం), పి నరసయ్య (విజయనగరం), వి భాను ప్రసాద్ (విజయనగరం,) బి కిరణ్ (విశా ఖపట్నం), కే కొండలరావు (కృష్ణ), వై పురుషోత్తం. (అనంతపురం), ఏ రాజ్ కుమార్( చిత్తూరు), కే ప్రవీణ్(శ్రీకాకుళం)బి.లక్ష్మీనారాయణ (నెల్లూరు), జి వెంకటేష్ (విజయనగరం) లు ఎంపికయ్యారు.




## ఉల్లాస్(వయోజన విద్య) పోస్టర్, బుక్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల


పొదిలి, మేజర్‌న్యూస్: ఉల్లాస్ (వయోజన విద్య) పోస్టల్‌బుక్స్‌ను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మంగళవారం మార్కా పురంలో ఆవిష్కరించారు. ఉల్లాస్ కింద పొదుపు గ్రూపులోని చదువు లేని మహిళలకు రాత్రిపూట ఉచితంగా చదువు నేర్పించడం మంచిదని, మహిళలు సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు డ్వాక్రా మహిళల్లో చదువు లేని మహిళలకు సాయంత్రం పూట ఉచితంగా విద్యను నేర్పించెందుకే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వెలుగు ఏపీఎం గోపాలకృష్ణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడుదగా 1039మందినీ అక్షరాశులుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకు న్నామని వయోజనవిద్య సూపర్వైజర్ చెన్నారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజయ్య, వెంకటరెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నిషా, డ్వాక్రా గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా గానాల రామ్మూర్తి 133వ జయంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఎమ్మెల్సీ గానాల రామ్మూర్తి 133వ జయంతి సందర్భంగా రాజీవ్ మార్గ్ రోడ్డు నందు ఆయన కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘీయులందరూ ఐకమ త్యంగా ఉండి సమాజంలో మిగతా వర్ణస్తులకు అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉండాలని, ఆ మహనీయుని బాటలో నడవాలని ఆయన ఆశయాలు సాధించటం కోసం అందరూ దీక్షను చేపట్టాలని నేతలు పిలుపునిచ్చారు.



## బిజెపి నూతన జిల్లా అధ్యక్షులు శెగ్గంను కలసిన అపిసెట్టి



గిద్దలూరు, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన శెగ్గం శ్రీనివాసులును గిద్దలూరు పట్టణ అధ్యక్షులు ఆధ్వ ర్యంలో ఒంగోలు భార తీయ జనతా పార్టీ ఆఫీస్‌లో కలసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గిద్దలూరు అసెంబ్లీ అభివృద్ధికి ఎన్డీఏ కూటమి తరపున తన వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, యువ నాయకులు కె.కృష్ణ పాల్గొన్నారు. అంతే కాకుండా గిద్దలూరు అసెంబ్లీలో బూత్ కమిటీల నియామకం పూర్తి చేయాలని నాయకులకు సూచించారు. పార్టీ మరింతగా బలపడాల్సిన అవసరం ఉంది అని జిల్లా అధ్యక్షులు సూచించారు.

## శ్రీ దాత్రే నమః వైదిక ధార్మిక పరిష్కారాల శిబిరము



బాపట్ల, మేజర్‌న్యూస్: జనవరి 24 నుండి ఫిబ్రవరి 6 వరకు వైదిక ధార్మిక పరిష్కారాల శిబిరము బాపట్ల చిలురోడ్డు పాండురంగ స్వామి దేవస్థానం లో శ్రీ థాత్రే నమః ట్రస్ట్, అన్నం సతీష్ ప్రభాకర్, బాపట్ల పట్టణ ప్రజల సహకారంతో జరగ నున్నదని తెలిపారు. ట్రస్ట్ సభ్యులు. ఈ కార్యక్రమంలో వేద వ్యాస విశాల బుద్ధ, వేద పురుష, బ్రహ్మశ్రీ డాక్టర్ కంభంపాటి చెన్నకేశవ శాస్త్రి విచ్చేసి శారీరక మానసిక రుగ్మతలకు వేదమంత్రాల ద్వారా పరిష్కారము చూపుతారని తెలిపారు. అందుకో సమే ఏర్పాటు చేయబడిన ఈ వైదిక ధార్మిక పరిష్కారాల శిబిరంలో పట్టణంలోని ప్రజలందరూ పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకో వాల్సిందిగా కోరారు భాజపా నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్.

## మురుగు నీటిని బయటకు పంపిస్తున్న పంచాయితీ అధికారులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజాం పట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రక్కనే లోతట్టు ప్రాంతంలో గతంలో కురిసిన వర్షాలకు నీరు నిలవ ఉండడంతో అవి చెత్తాచెదారంతో ఉండి దుర్వాసన మరి యు మురుగునీరు వెళ్లే మార్గము లేక ఆ ప్రాంతంలో ఉన్న డ్రైనేజ్ నీరంతా అక్కడ చేరుకుని దుర్వాసనతో ప్రజలకు ఇబ్బందికరంగా మారడంతో సమాచారం తెలుసుకున్న పంచాయితీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు స్పందించి మంగళవారం జెసిపి సహాయంతో డ్రైనేజీలో పూడికపో యిన మట్టిని మరియు నిల్వ ఉన్న నీటిని జెసిపితో కాలువ తీసి బయటకు పంపించి ఆ ప్రాంతమంతా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రమేష్ తదితరులు ఉన్నారు.

## శాప్ చైర్మన్ రవిని కలసిన టిడిపి నాయకులు



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ అనిమిని రవి నాయుడును దర్శి టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పర్చూరు ఎమెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంప్ ఆఫీస్‌లో శాప్ చెర్మన్ అనిమిని రావినాయుడుని టిడిపి నాయకులు కలిశారు. దర్శి నియోజకవర్గంలో స్టేడియం నిర్మాణంకు నిధులు కేటాయించాలని, నియోజకవర్గంలో క్రీడా అభివృద్ధి కృషి చేయాలని కోరారు. రవి నాయుడు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. శాప్ చైర్మన్‌ను టిడిపి నాయకులు రెండో వార్డు కౌన్సిలర్ వి.సి.రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు పుల్లల చెరువు చిన్న, నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి గుర్రం బాలకృష్ణ కలిసి పూలమాల, శాలువాతో సన్మానించారు.

## నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: సైబర్ నేరాల పట్ల, ఈవ్ టీజింగ్, మరియు మత్తు పదార్థాలకు విద్యా ర్థులు దూరంగా ఉండి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని నిజా ంపట్నం ఎస్సై కే. తిరుపతి రావు విద్యార్థులకు సూచించారు. మంగళవారం నిజాంప ట్నం మండల కేంద్రంలో ఉన్న ఐటిఐ కళాశాల విద్యార్థు లకు చిన్న పిల్లల పట్ల జరుగుతున్న నేరాలగురించి బాల్యవివాహాల నిర్మూలన గురించి మరియు హెల్మెట్ యొక్క ప్రాధాన్యత, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు ప అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# అద్దంకిలో రహదారి భద్రతా మాసోత్సవాలు



అద్దంకి, మేజర్‌న్యూస్ అద్దంకి ఆర్టీసీ గ్యారేజీ వద్ద 36వ రహదారి భద్రత మాసోత్సవాలు మంగళవారం జరిగాయి. డిపో మేనేజర్ రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిఐ సుబ్బరాజు ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల కారణంగా జనాభా వృద్ధి రేటు పడిపోయే ప్రమాదం ఉం దన్నారు. కొత్తగా అమలులోకి వచ్చిన చట్టాల ప్రకారం శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడపడం, వాటిపై ఎక్కి ప్రయాణించడం నేరమన్నారు. ఇలాంటి సమయంలో జరిగిన ప్రమాదాలకు 10 సంవత్సరాల కారాగార శిక్ష విధించ డం జరుగుతుందన్నారు. లైసెన్సు లేని యువతకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడంకూడా నేరంగా పరిగణించబడుతుం దన్నారు. ప్రయాణీకులకు, ప్రజలకు రహదారి భద్రత, నియమాల గురించి అవగాహన పెంచినపుడు మాత్రమే ప్రమాదాలను తగ్గించేందుకు అవకాశం ఉందన్నారు. నామ్ రహదారిపై రోజుకు 15-20 వేల వాహనాలు తిరుగుతున్నాయని, ప్రతి వాహన చోదకుడికి రవాణా భద్రత గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అశోక్ లేలాండ్ కంపెనీ ప్రతినిధి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఏటా14.64 లక్షల ప్రమాదాలు జరుగుతున్నాయని, 168 లక్షల మంది మృత్యువాతకు గురవుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తుందన్నారు. బస్సులు ఎక్కి దిగే సమయంలో పాటించాల్సిన నియమాల గురించి ప్రయాణీకులకు క్షుణ్ణంగా తెలియజేయాలన్నారు.

# 25లోపు శ్రమ శక్తి సంఘాలు ఏర్పాటు చేయాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఈ నెల 25వ తేది లోపు శ్రమ శక్తి సంఘాలు ఏర్పాటు చేసి 40, 50 మంది కూలీలతో గ్రూప్ ఏర్పాటు చేయాలని డ్వామా పీడీ గంగవరపు జోసఫ్ కుమార్ కోరారు. ముండ్లమూరులోని ఉపాధి హామీ కార్యాలయం లో పిల్డ్ అసెస్టెంట్‌లతో జరిగిన సమావేశంలో పీడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ గ్రామాలలోని రైతులు పొలాల్లో నీటి నిల్వ కుంటలు ను తీయించాలని అదేవి దంగా పొలాల్లోని కాలువలో పూడిక తీయించాలని కోరారు. ప్రతి ఒక్కరికి పని కల్పించాలని కోరారు. శంకరాపురంలో కూలీలకు పని కల్పిస్తూ, పొలాలలో నీటి కుంటలు తీయించిన ఫీల్డ్ అసిస్టెంట్ మస్తాన్‌ను పీడీ అభినందిం చారు. అనంతరం శంకరాపురంలోని గోకులం షెడ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూరపాటి నారా యణ స్వామి, యంపిడిఓ జనార్ధన్, ఎ.పి.డి లలిత కుమారి, ఎ.పి.ఒ నాగ రాజు, ఈ.సి జి.శివరామ కృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, టిడిపి నాయకులు మందలపు తిరుపతి రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాళ్లపాలెం, గుడిపాటిపల్లె గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని జాళ్లపాలెం, గుడిపాటి పల్లె గ్రామాలలో మంగళవారం నాడు వ్యవసాయ శాఖ వారి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సహాయ వ్యవసాయ సంచాలకులు కనిగిరి ఈ.వి రమణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రబీ సీజన్లో పంట ఇన్సూరెన్స్ చేసుకున్న రైతులు అందరూ తమ ఇన్సూరెన్స్ అప్లికేషన్లను సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందికి అందజేసి ఖచ్చితంగా ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా తెలియపరిచారు. కేవలం ఇన్సూరెన్స్ చేసుకొని ఈ పంట నమోదు చేసుకొని రైతులు ఇన్సూరెన్స్‌కు ఎలిజిబుల్ కారని తెలిపారు. త్వరలో ప్రతి రైతుకు ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అందుకోసం ప్రతి రైతు తమ పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్ ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌ను తీసుకొని రైతు సేవ కేంద్రం సిబ్బందిని కలిసి సంప్రదించి ఈ గుర్తింపు సంఖ్యను పొందవలసిందిగా తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఉచిత పశు వైద్యశిబిరాలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ఈనెల 22 నుండి 31వ తేదీ వరకు ఉచిత పశు వైద్య శిబిరాలు జరగనున్నట్లు సంతనూతలపాడు పశు వైద్యాధికారులు డాక్టర్ బి.ప్రతాప్ రెడ్డి, డాక్టర్ పి.చిరంజీవిలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పశు వులకు నట్టల నివారణ మందును తాగించడం జరుగుతుం దని వారు పేర్కొన్నారు. ఆవులు, గేదలకు, దూడలకు, గొర్రె లు, మేకలకు నట్టల నివారణ మందులను, గొర్రెలకు మేక లకు, బొబ్బ వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరుగు తుందని వారు తెలిపారు. పశువులకు వివిధ పరీక్షలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు వారు వెల్లడి ంచారు. ఈ ఉచిత పశు వైద్య శిబిరాలను ఆయా పోషకు లు సద్వినియోగపరుచుకోవాలని వైద్యులు ప్రతాపరెడ్డి, చిరంజీవిలు కోరారు. పశువైద్య బృందం మం డలంలో రోజు కు రెండు గ్రామాలలో ఈ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహి స్తున్నట్టు వారు తెలిపారు. ఈనెల 22వ తేదీన గురువారెడ్డి పాలెం, యం.వేములపాడు గ్రామాలు, 23న చంద్రపాలెం, లక్ష్మీపురం గ్రామాల్లో, 24న రుద్రవరం, చిలకపాడు గ్రామాల్లో, 25న ఎనికెపాడు, ఏండ్లూర్ గ్రామా ల్లో, 27న గుమ్మలంపాడు, పి తక్కెళ్ళపాడు గ్రామాల్లో, 28న మైనంపాడు గ్రామములో, 29న మద్దులూరు, మంగమూరు గ్రామాల్లో, 30న కొనగాని వారి పాలెం, 31న పి.గుడిపాడు గ్రామంలో ఈ ఉచిత పశు వైద్య శిబిరాలు జరగనున్నట్టు పశువైద్యాధికారులు ప్రతాపరెడ్డి, చిరంజీవిలు పేర్కొన్నారు.

# పొలం పిలుస్తుందిలో వరిపంట కోత ప్రయోగం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట గ్రామం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖరీఫ్ పంటకు సంబంధించి కోతకు వచ్చినటువంటి ధాన్యాన్ని ప్రభుత్వం వారు అందించే మద్దతు ధరకు విక్రయించడానికి గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి తేమ శాతాన్ని పరీక్ష చేయించుకొని వారికి అందుబాటులో ఉన్న మిల్లు దగ్గరనుంచి గోనె సంచులు అందుబాటులో ఉంటాయని లేనియెడల రైతు సొంత ఖర్చుతో తెచ్చుకున్నచో వారికి డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలపడం జరిగింది. అలాగే రబీ పంట వేసినటువంటి రైతులు తమ పంటను ఈ -పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్, ఏఇఓ.జస్వంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు మనీషా, కావ్య, రుఫియా, సరేనా, కుసుమ, టాటా ఇన్సూరెన్స్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మినుములో కాండపు ఈగ



నగరం, మేజర్ న్యూస్ : మండలంలో రబీలో మినుము పంట అధికంగా పండి స్తున్నారని, కాండపు ఈగ కాండంలో చేరి తినటంతో మొక్క ఎండిపోతుందని, దీని నివారణకు ఎసిపెట్ ఒక గ్రాము లేక డైమితోయెట్ 2 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి నివారించుకోవచ్చని మండల వ్యవసాయాధికారి వేమూరి రమే ష్‌బాబు సూచించారు. మంగళ వారం మండల పరిధిలోని కొలగానివారి పాలెం, పమిడిమర్రు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల వద్ద వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రమేష్‌బాబు మాట్లాడుతూ పంట పూత దశలో వున్న ప్పుడు పూమొగ్గల్లో పిల్ల పురుగులు న్నట్లయితే క్లోరిపైరిఫాస్ 2.5 ఎంఎల్ లేదా తయోడికర్బ్ ఒక గ్రాము ఒక లీట రు నీటిలో కలిపి పిచికారి చేసి నివారిం చుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయా ధికారులు పొలాలను సంద ర్శించి రైతు లకు తగు సూచనలు చేశా రు. కార్యక్ర మంలో ఎఇఓ కె. నాగశ్రీని వాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకు రాలు బి. గంగాభవాని, రైతులు పాల్గొన్నారు.

## బుక్కాపురంలో రీసర్వేపై అవగాహన



దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ వన్ మండల్ - వన్ విలేజ్ కార్యక్రమం దర్శి మండలంలోని బుక్కాపురం రెవెన్యూ గ్రామం నందు రీ సర్వే అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. బుక్కాపురం గ్రామం లో 488 పట్టాదారులు ఉండి, విస్తీర్ణం 1636.96 ఏకరములు కలిగి ఉన్నారు. ఇందులో భాగంగా కనిగిరి ఆర్.డి.ఓ కేశవర్ధన్ రెడ్డి, తహశీల్దార్ శ్రావణ్ కుమా ర్, సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ అధికా రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అవగాహన సదస్సు నందు ఆర్డీఓ తహశీల్దార్ రీ సర్వే విధి విధానాలు, రీ సర్వేపై అవగాహన కల్పించారు. సభలో మాట్లాడుతూ, గ్రామ ప్రజల భాగస్వా మ్యం ముఖ్య పాత్ర వహిస్తుంది అని తెలిపినారు. తదుపరి సర్వే, రెవెన్యూ బృందంతో కలసి భూకమతంను రీ సర్వే పద్ధతిలో కొలతలు పరిశీలించారు.

## కార్డుదారులందరికీ పని కల్పించాలి



కర్లపాలెం, మేజర్ న్యూస్.మహాత్మా గాంధీ ఉపాధిహామీ పథకం కార్డుదారు లందరికి పని కల్పించాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో జరుగుతు న్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల తో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు

## రామచంద్రాపురంలో పశు వైద్య శిబిరం



దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టినటువంటి పశు ఆరోగ్యశిబిరాలలో భాగంగా దర్శి మండలం రామచంద్రాపురం గ్రామం పశు వైద్య శిబిరం జరిగింది. నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ కడియాల లలిత్ సాగర్ ఆదేశాలతో ఒంగోలు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో డాక్టర్ యం.బసవయ్య, పశు సంవర్ధక శాఖ సహాయకులు బి.ఆదిలక్ష్మి, కె.వెంకటేశ్వర్లు, జి.జోయల్ రాజు, దివ్య, అశ్విని గ్రామంలోని పెద్దలు పాల్గొన్నారుఅందులో భాగంగా 32 పశువులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. రైతులకు మినిరల్ మిశ్రమం, నులి పురుగుల మందులు అందచేశారు.

## చెర్లోపల్లి పంచాయతీలో పారిశుద్ధ్య పనులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ పరిధిలోని ఏకునాంపురం గ్రామంలో యం పీటిసి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, సర్పంచ్ కామన బోయిన రమణమ్మ వెంకటస్వామి సూచనల మేరకు మంగళవారం పారిశుద్ధ్య నివారణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువీధుల్లో మురుగునీరు కాలువలు శుభ్రంచేసి రహదారుల వెంబడి పిచ్చిమొక్కలు తొలగించారు. అనంతరం గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ స్వచ్ఛ కార్మికులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌ను సన్మానించిన పివి కృష్ణారావు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి సెగ్గం శ్రీనివాస్‌ని మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పి.వి.కృష్ణారావు ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో పాల్గొనిఘనంగా సన్మానించి మార్కాపురం నియోజకవర్గంలోని సమస్యలను కూటమి దృష్టికి తీసుకువెళ్లి మార్కాపురం జిల్లా, వెలుగొండ ప్రాజెక్టు, మార్కాపురంలో మెడికల్ కాలేజీ పూర్తి చేయటానికి గట్టిగా కృషి చేయాలని అవి పూర్తి చేయుటకు సహకరించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు



కొండేపి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొండేపిలోని మద్దూరు రోడ్డులో గల జేఎల్ కోల్డ్ స్టోరేజ్ సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరో ఇరువురు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. స్థానికులు తెలియపరచిన వివరాలు ప్రకారం అద్దంకి మండలం శంకరాపురం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మంగళవారం జరుగుమల్లి మండలం కామేపల్లి పోలేరమ్మ గుడివద్దకు వచ్చి మద్యం తాగకుండా ఉండటానికి గుడి వద్ద కంకణాలు కట్టించుకొని తిరుగు ప్రయాణంలో కొండేపి సమీపంలో ట్రాక్టర్లు ఢీకొని మృతి చెందినట్లు వారు తెలియజేశారు. మృతి చెందిన వ్యక్తి చిరంజీవిగా గుర్తించగా మరోకరి పేరు అవీను, మూడవ వ్యక్తి పేరు దుర్గారావు, వీరిని వైద్యం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కి తరలించారు.

# నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: నిరక్ష్యరాస్యులను అక్షరాసులుగా మార్చుటకు ప్రభుత్వం ఉల్లాస్ లక్ష్మిని కావున ప్రతి ఒక్కరూ నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా మార్చడంలో మహిళలకు సాధ్యమవుతుందని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో వాలంటీర్ల ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం మండల వెలుగు ఏబీఎన్ జయరాజ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివరించడం జరిగిందన్నారు వాలంటీర్లు ఫ్యూచర్‌గా స్వచ్ఛందంగా ముందుకు రావడం ఆశించదగ్గ విశేషం అన్నారు. ఈ మండలంలో మొదటి విడతగా 527 మంది నిరక్ష్యరాస్యులను అక్షరాసులుగా మార్చడానికి 10 మందికి ఒకరు చొప్పున ట్రైనింగు ఇవ్వడం జరిగింది అన్నారు. ప్రతిరోజు సాయంత్రం ఏదో ఒక సమయాన గంట నుండి రెండు గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం వాచకాల పోస్టర్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు మండల వెలుగు ఎపిఎం డి.జయరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు, వాలంటీర్ల టీచర్లు పాల్గొన్నారు.

# ఎండు చేపల ఫ్యాక్టరీ ద్వారా మహిళలకు జీవనోపాధి

బాపట్ల, మేజర్‌న్యూస్: నిజాంపట్నం హార్బర్ అభివృద్ధిలో భాగంగా ఎండు చేపల ఫ్యాక్టరీ ఏర్పాటుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. స్ఫూర్తి ప్రాజెక్టు ద్వారా జిల్లాలో ఎండు చేపల ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. మారిటైం బోర్డు పరిధిలోనే హార్బర్ కు అనుసంధానంగా ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామన్నారు. తీర ప్రాంతాల కారిడార్ లో ఎండు చేపల ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే 500 మంది పొదుపు సంఘాలలోని మహిళా సభ్యులు జీవనోపాధి పొందుతారన్నారు. రెండు ఎకరాల భూమిని కేటాయించాలని అటవీ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఆ ప్రాంతంలో మడ అడవులు ఉన్నందున ప్రభుత్వానికి నివేదిక పంపాలని చెప్పారు. నిజాంపట్నం హార్బర్ ఫేజ్-2 కింద జరుగుతున్న అభివృద్ధి పనులకు మరికొంత భూమి కేటాయించాలని ఇప్పటికే మారి టైం బోర్డ్ ప్రతిపాదించిందన్నారు. మడ అడవులలోనే ఆ భూమిని కేటాయించే ప్రతిపాదనలో ఎండు చేపల ఫ్యాక్టరీ నిర్మాణానికి రెండు ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తిస్థాయిలో సౌర విద్యుత్ ద్వారా రూపొందించిన ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్ఫూర్తి ప్రాజెక్టు ద్వారా 90 శాతం రాయితీపై రూ.ఐదు కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో మహిళలకు జీవనోపాధి మరింత పెరుగుతుందన్నారు. ఇక్కడ ఉత్పత్తి చేసే ఎండు చేపలు ఎలాంటి రసాయనాలు, ఉప్పు లేకుండా పూర్తిస్థాయిలో మరింత ఆరోగ్యకరమైనవిగా ఉంటాయని వివరించారు. ఇక్కడ ఉత్పత్తి చేసే ఎండు చేపలు స్థానిక వినియోగానికి, విదేశాల ఎగుమతులకు ఉపయోగపడతాయని చెప్పారు. మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రాథమికంగా రూపొందించిన నివేదికను ప్రభుత్వానికి పంపుతామన్నారు. భూమిని కేటాయిస్తే నిబంధనలను అనుసరిస్తూ ప్రాజెక్ట్ నిర్మాణంపై అధికారులు దృష్టి సారించాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కమిటీలోని డి ఆర్ డి ఏ పద్మ, మత్స్య శాఖ సహాయ సంచాలకులు కృష్ణ కిషోర్, అటవీ శాఖ అధికారి భీమయ్య, మారి టైం బోర్డు అధికారులు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్భాటాలు లేకుండా ప్రజా నాయకుడిగా ఉంటా



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఎటువంటి ఆర్భాటాలకు పోకుండా పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలతో సాధారణ వ్యక్తిలా కలిసిపోయేవాడే అసలైన నాయకుడు అని వైసీపీ మైనార్టీ విభాగం రాష్ట్రకార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అన్నారు. ఆ తరహాలోనే తాను కూడా వ్యవహరిస్తుంటానని, సాధారణ వ్యక్తిలానే తాను ప్రజలలోకి వెళ్లేందుకు ఇష్టపడతానని ఆయన అన్నారు. తన జన్మదినోత్సవాన్ని పురష్కరించుకొని పేదలకు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలలో సాధారణ వ్యక్తిలా కలిసిపోయినపుడే వారి కష్టాలను అర్థంచేసుకొనేందుకు నాయకుడికి అవకాశం దొరుకుతుందని ఆయన అన్నారు. మాస్టర్ ఫౌండేషన్ ద్వారా పేదలకు దుస్తులు, ఆహార పంపిణీ ఇతర సేవా కార్యక్రమాలను తాను అనునిత్యం చేస్తుంటానని ఆయన పేర్కొన్నారు. మీ ఆశీర్వాదం ఉన్నంత వరకు ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తుంటూనే ఉంటానని ఆయన వెల్లడించారు.

# మహిళలంతా విద్యావంతులు కావాలి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలంతా విద్యావంతులు కావాలని ఎంపీడీవో జ్యోతి అన్నారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో జరిగిన ఉల్లాస్ విద్యా వాలంటీర్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలంతా చదువుకొని సమాజాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం కాకుమాను సుబ్బారావు మాట్లాడుతూ నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాసులను చేయటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. వయోజన విద్య మండల సూపర్వైజర్ పోతురాజు మాట్లాడుతూ వయోజనులకు విద్య నేర్పించి వారికి అన్ని విషయాలను అర్థమయ్యే రీతిలో చెప్పి విద్యావంతులుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం యానిమేటర్లు 66మంది, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్యశిబిరానికి స్పందన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు సర్పంచ్ బొలగాని అరుణకుమారి. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణుగోపాలరావు ఆదేశాల మేరకు పిట్టలవానిపాలెం గ్రామంలో డాక్టర్ కిరణ్, పశు వైద్య సహాయకులు పి నాగరాజు, జ్యోతి పశు వైద్య శిబిరం ప్రారంభించారు. తెదేపా నాయకుడు బొలగాని సుబ్బారావు, మాజీ ఎంపీపీ నారాయణ, గోకరాజు నరసరాజు పశు ఆరోగ్య శిబిరాల వాల్ పోస్టర్స్ కరపత్రాలు ఆవిష్కరించారు. శిబిరంలో 45 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి వాటికి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. శిబిరంలో గర్భకోచ వ్యాధులకు చికిత్స, చిన్న దూడలు, సన్నా జీవాలకు ఉచితంగా నివారణ మందులను పంపిణీ చేశారు. ఉచిత పశు వైద్య శిబిరానికి రైతులు, ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

## వెంకటసుబ్బయ్యకు ఎమ్మెల్యే బిఎన్ ఘననివాళి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బొడ్డువారిపాలెం అంబేద్కర్ నగర్ నగరకు చెందిన దళిత వృద్ధ నాయకులు నూతలపాటి వెంకటసుబ్బయ్యకు అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం వారి నివాసం వద్ద బి.ఎన్. విజయ్ కుమార్, ఎమ్మెల్యే తండ్రి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి.దానం సతీమణి బి.సరోజినీ తదితరులు వెంక ట సుబ్బయ్య మృతదేహానికి ఘన నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంత నూతలపాడు మాజీ సర్పంచ్, బాపట్ల పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ సెక్రెటరీ రంపతోటి అంకారావు, మాజీ ఉప సర్పంచ్ రావుల సుబ్బారావు, సంఘ నాయకులు తెలగతోటి జాన్సన్ తదిత రులు పాల్గొని వెంకటసుబ్బయ్యకు నివాళులు అర్పించారు.

## సర్వేలు పూర్తి చేయాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాస రావు అన్నారు.కర్లపాలెం మండలం పేరలిలో ఆరోగ్య కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న లెప్రసి సర్వే తీరును పరిశీలించారు.ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని రామకృష్ణ భక్త సమాజం లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు బ్రహ్మచారి ప్రశాంత్ ఆధ్వర్యంలో నామ సంకీర్తన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తుషారా పూర్ణవల్లి ని బండ్రెడ్డి రజని దుశాలువతో సన్మానించి ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని చేయాలని మన హిందూ ధర్మం లో ఇవి కూడా ముఖ్యమని చెప్పారు.

## కాలభైరవ దేవస్థానంలో అష్టమి వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో హైవే సమీపంలో ఉన్న శ్రీ ప్రసన్న కాలభైరవ దేవస్థానంలో మంగళవారం సాయంత్రం సందర్భంగా అష్టమి వేడుకలు విశేష పూజా కార్యక్రమాలు చేపట్టినట్టు నిర్వాహకులు పేర్కొన్నారు.